మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | బుధవారం • 12-4-2023 • సంపుటి:7 • సంచిక:97 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

చైత్రమాసం, బుధవారం, తిథి: సప్తమి, ఉ.5.39 నుంచి రేపు ఉ.3.44 వరకు, నక్షత్రం: పూర్వాషాఢ, ఉ.11.59 నుంచి రేపు ఉ.10.43 వరకు, వర్జ్యం: సా.9.04-10.35 వరకు, దుర్ముహూర్తం: లేదు, రాహుకాలం: మ.12.17-1.49 వరకు

స్టాలిన్‌కు సుప్రీం కోర్టు షాక్

2 ఆర్ఎస్ఎస్ ర్యాలీకి లైన్ క్లియర్

ముగింపు దశకు కరోనా

అయినా సరే నిర్లక్ష్యం వద్దు.. బూస్టర్ డోసు తీసుకోవాల్సిందే

ఈసీఎంఆర్ మాజీ సైంటిస్ట్ గంగాఖేడ్కర్ 2

అదానీ కోసం తెలుగు రాష్ట్రాలు బలి

- నష్టాలు జాతికి.. లాభాలు దోస్తులకు
- వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ వెనుక కేంద్రం కుట్ర ఇదీ..
- బయ్యారాన్ని ఎండబెడుతున్నదీ అందుకే
- తెలుగు రాష్ట్రాల ప్రజలు అర్థం చేసుకోవాలి
- నేను చెప్పింది అబద్ధమైతే పరువు నష్టం దావా వేయండి
- ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 11 (మనం న్యూస్): వైజాగ్ స్టీల్ ప్లాంట్ టేకోవర్‌పై బీజేపీ నాయ కులు చేస్తున్న ఆరోపణలపై మంత్రి కేటీఆర్ సీరియస్ అయ్యారు. విశాఖ ఉక్కు విషయంలో చూపిస్తున్న ఉత్సాహం బయ్యారం విషయంలో ఎందుకు చూపిస్తలేరని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు అడుగుతున్న ప్రశ్నలకు ఆయ న సమాధానమిచ్చారు. విషయం పరిజ్ఞానం లేని ఆయనకు చెబితే ఓ బాధ.. చెప్పకుంటే ఓ బాధ అని మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆయనకు వచ్చిన సందేహం మరెవరికీ రావొద్దనే ఉద్దేశం తో దీనిపై పూర్తి వివరణ ఇచ్చారు. 'మీరు విశా ఖ ఉక్కు విషయంలో చూపిస్తున్న ఉత్సాహం.. బయ్యారం విషయంలో ఎందుకు లేదు అని తెలంగాణ రాష్ట్ర బీజేపీ

..మిగతా 2లో

2024లో బీజేపీదే అధికారం

300కు పైగా లోక్‌సభ స్థానాలు గెలుస్తాం

మోదీనే మూడోసారి ప్రధాని

కేంద్ర హోం మంత్రి అమిత్ షా

గౌహతి, ఏప్రిల్ 11: 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీజేపీ 300కు పైగా లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకుంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అస్సాం దిబ్రూఘర్‌లో జరిగిన ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ మంగళవారం ఈ వ్యాఖ్యలు చేశారు. ఈశాన్య రాష్ట్రాల్లో 14 లోక్‌సభ స్థానాలకు గానూ 12 స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తుందని అన్నారు.2024 ఎన్నికల్లో

..మిగతా 2లో

అన్నదాతలకు చల్లటి కబురు

ఈ సారి వర్షాలకు ఢోకా లేదు

భారత వాతావరణ శాఖ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: ఈ ఏడాది భారతీ యులకు బ్యాడ్ న్యూస్ అంటూ ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఉష్ణోగ్రతలు తీవ్రంగా వుంటాయని, వర్షాలు కూడా ఆశించిన స్థాయిలో ఉండవని ఈ సంస్థ తెలిపింది. దేశంలో రుతుపవన వర్షాలు సాధారణం కంటే తక్కువగా ఉండనున్నాయని చెప్పుకొ చ్చింది. కరవు ఏర్పడేందుకు 20 శాతం అవ కాశాలు ఉన్నాయని చెప్పుకొచ్చిందీ సంస్థ. అయితే దీనిపై తాజాగా భారత వాతావరణ శాఖ స్పందించింది. స్కైమెట్ సంస్థ చెప్పి నదానికి పూర్తి భిన్నమైన రిపోర్ట్ ఇచ్చింది. ఈఏడాది వర్షాలకుల ఎలాంటి లోటు లేదని చెప్పుకొచ్చింది. నైరుతి రుతుపవనాలతో ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదవు తుందని ఐఎండీ అంచనా వేసింది. నైరుతి రుతుపవనాల సమయంలో

..మిగతా 2లో

పాకిస్థాన్ కంటే మా దేశంలోనే ముస్లింలు బాగున్నారు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

వాషింగ్టన్, ఏప్రిల్ 11: భారత్‌లో ముస్లిం మైనార్టీలపై హింస జరుగుతోందంటూ పశ్చి మ దేశాల్లో వస్తున్న వార్తలను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్రంగా ఖండించారు. ప్రపంచంలోనే అత్యధిక ముస్లిం జనాభా ఉన్న రెండో దేశం భారత్ అని ఆమె తెలిపారు. ఇస్లామిక్ దేశమైన

..మిగతా 2లో

126 మండలాల్లో వడగాల్పులు

బయటకి వెళ్తున్నారా.. జాగ్రత్త!

రానున్న రోజుల్లో తారెత్తించనున్న ఎండలు

విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడి

అమరావతి, ఏప్రిల్ 11 (మనం న్యూస్): ఏపీ ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రోజుల్లో ఎండలు తారెత్తించనున్నాయని ప్రకటించింది. ప్రజ లకు బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఆగ్నేయ నుంచి నైరుతి దిశలో గాలులు వీస్తుండటంతో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా ప్రాంతాలలో రాబోయే 3 రోజుల్లో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సగటు ఉష్ణోగ్రతల కంటే 2 నుంచి 4 డిగ్రీల సెంటిగ్రేడ్ అధికంగా నమోదవుతాయని అంచనా వేశారు. అటు రాయలసీమలో కూడా పొడి వాతావరణం ఏర్పడుతుంది. ఇక్కడ కూడా ఎండలు మండిపోనున్నాయని తెలిపింది. ఐఎండీ అంచనాల ప్రకారం.. రేపు 4 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 126 మండలాల్లో వడగాల్పులు వీచే అవకా శం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ఎండ నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల

..మిగతా 2లో

స్టీల్ ప్లాంట్‌పై దిక్కుమాలిన రాజకీయాలు

అసలు ఆ విషయం గమనించరా?

వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల

అమరావతి, ఏప్రిల్ 11 (మనం న్యూస్): విశాఖ స్టీల్ ప్లాంట్ వ్యవహారం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ వర్సెస్ తెలంగాణ సర్కార్‌గా మారుతోంది. దీనిపై స్పందించిన వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి.. సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఒక సీరియస్ అంశంపై స్పందించే తీరా ఇది? అని ప్రశ్నించిన ఆయన.. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో అందరి కంటే ఎక్కువగా స్పందించింది సీఎం వైఎస్ జగనే అన్నారు. తెలంగాణ మంత్రి కేటీఆర్ మాటల అర్థం కూడా ఇదేనన్న ఆయన.. స్టీల్ ప్లాంట్‌ను ఏ విధంగా రక్షించుకోవచ్చు అనే అంశంపై ముఖ్యమంత్రి కొన్ని సూచనలు చేశారు.. క్యాప్టివ్ మైన్స్ కేటాయించాలని సీఎం కేంద్రాన్ని కోరారు.. స్టీల్ ప్లాంట్‌కు ఉన్న ఏడు వేల ఎకరాల భూమిని తాకట్టు పెట్టి ఆర్థికంగా ప్లాంట్‌ను ఆదుకోవచ్చు అనేది ఒక ప్రతిపాదనగా ఉందన్నారు. అసలు ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ ప్రకటనలో ఏముందో కూడా చూడకుండా రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారు అని మం డిపడ్డారు. 40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు, ఆయన పార్టీ కూడా అసలు కేంద్ర ప్రకటనలో ఏముందో చూడరా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు సజ్జల. తెలంగాణ ప్రభుత్వం, ఇతర సంస్థలకు పాల్గొనే అవకాశం

..మిగతా 2లో

'నా అధికారాల జోలికి రావొద్దు..'

లాయర్‌పై సీజేఐ చంద్రచూడ్ ఆగ్రహం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: దేశ అత్యున్నత న్యాయస్థానంలో మంగళవారం అసాధారణ సంఘటన చోటుచేసుకుంది. ముందస్తు విచా రణకు పట్టుబట్టిన ఓ న్యాయవాదిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చం ద్రచూడ్ అసహనం వ్యక్తం చేశారు. ''నా అ. దికారాల జోలికి రావొద్దు'' అంటూ తీవ్రంగా మండిపడ్డారు. ఏప్రిల్

..మిగతా 2లో

రేషన్ కార్డుదారులకు.. త్వరలో మరిన్ని సరుకులు

గుడ్ న్యూస్ చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం

175 సీట్లు గెలిచి తీరుతాం

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అమరావతి, ఏప్రిల్ 11 (మనం న్యూస్): రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పనుంది రాష్ట్ర ప్రభుత్వం. ఇప్పటికే నేరుగా ఇంటికే రేషన్ సరకులను అందిస్తోన్న ఏపీ ప్రభుత్వం త్వరలోనే రేషన్ సరకుల జాబితాలో మరికొన్ని ఆహార ధాన్యా లను చేర్చనుంది. ఈ విషయమై తాజాగా ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పలు కీలక విషయా లు వెల్లడించారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ కార్యదర్శిని కలిసిన ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ధాన్యం సేకర ణ అంశాలపై పౌరసరఫరాల శాఖ అధికా రుల తో చర్చించినట్లు తెలిపారు

..మిగతా 2లో

టీటీడీ ఆసుపత్రుల్లో సేవలు అభినందనీయం

శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ దేశానికే ఆదర్శం

కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి

తిరుపతి(టీటీడీ), ఏప్రిల్ 11, మనం న్యూస్: ఒక దేశ అభివృద్ధిలో ప్రజల ఆరోగ్య సంరక్షణ మరియు విద్య రెండు కీలకమైనవని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాలు, పెట్రోలి యం, సహజ వనరుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. మంగళవారం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనానంతరం కేం ద్ర మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృద యాలయం, బర్డ్ ఆసుపత్రులను సంద ర్శించా రు. శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ ఆసుపత్రి దేశానికే ఆదర్శమని ఆయన కొనియాడారు. శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృద యాలయ ఆసుపత్రి వార్డుల్లో గుండె జబ్బు లతో చికిత్స పొందుతున్న చిన్నారులను, క్యాథ్ ల్యాబ్, ఐసీయూ తదితర వార్డులను మంత్రి సందర్శించి, రోగుల తల్లిదండ్రులతో మాట్లా డారు. నిరుపేదలకు ఉచితంగా గుండె శస్త్రచికి త్సలు చేసి బాలింతలకు,

..మిగతా 2లో

లోకేశ్ పాదయాత్ర ఓ కామెడీ షో

బాలయ్య మాట్లాడితే ఆరునెలలైనా అర్థం కాదు

తెలుగు అకాడమీకి పూర్వవైభవం తెస్తాం

తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ లక్ష్మీ పార్వతి

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకమే

బీఆర్ఎస్ ఉద్దేశం ఏంటో చెప్పాలి: మంత్రి గుడివాడ అమర్నాథ్

విజయవాడ, ఏప్రిల్ 11 (మనం న్యూస్): విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకర ణకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం మొదటి నుంచి వ్యతిరేకమని, అయినా దుష్ప్ చారం చేయడం దారుణమన్నారు ఆం ధ్రప్రదేశ్ ఐటీ, భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్. మంగళ వారం ఆయన మీడియాతో మాట్లాడు తూ..విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకర ణకు మేము వ్యతిరేకం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పారు. మూడు లక్షల మంది ప్రజలు సాక్షిగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని సీఎం జగన్ గళం వినిపించారు. ప్రధానికి లేఖ రాశారు.. వైఎస్సార్సీపీ ఎంపీలు పార్లమెంట్‌లో నిలదీశారు. స్టీల్ ప్లాంట్ కార్మికుల ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా

..మిగతా 2లో

ఏపీ విభజన కేసు విచారణ ఏప్రిల్ 18కి వాయిదా!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: ఏపీ విభజన కేసు విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది సుప్రీంకోర్టు. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం నల్లారి కిరణ్కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్కుమార్, తెలంగాణ వికాస కేంద్ర తదితరులు దాఖలు చేసిన పిటిషన్లు ఇవాళ జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ బీవీ నాగరత్నల ధర్మాసనం ముందుకొ చ్చింది. మధ్యాహ్న భోజన విరామ సమయానికి ముం దు ఏపీ తరపు అడ్వొకేట్ ఆన్ రికార్డ్స్ మెహ్ఫూజ్ నజ్కీ ఈ పిటిషన్లు విచారించాలని న్యాయమూర్తుల్ని కోరారు. ఇటీవలే రాజధాని కేసు విచారణ వాయిదా అంశాన్ని గుర్తు చేసిన జస్టిస్ కేఎం జోసెఫ్.. ఈ పిటిషన్లు కూడా అవేనా అని ఆరా తీశారు. రెండు అంశాలకు సంబంధం లేదని వేర్వేరు పిటిషన్లుగా ఇప్పటికే వేరు చేసి జాబితా చేశారని నజ్కీ వివరించారు. భోజన విరామ అనంతరం కేసుల విచారణలో భాగంగా విచారిస్తామని న్యాయమూ ర్తులు తెలిపారు. సాయంత్రం కోర్టు సమయం ముగిసేనాటికి పిటిషన్లు బెంచ్ మీదకు రాకపోవడంతో ఉండవల్లి అరుణ్‌కుమార్ మరోసారి ఈ అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఈ పిటిషన్లు వచ్చే మంగళవారం విచారిస్తామని, ఆ మేరకు విచారణ జాబితా చేర్చాలని జస్టిస్ కేఎం జోసెఫ్ రిజిస్ట్రీని ఆదేశించారు.

..మిగతా 2లో

'చైతన్య రథం ఎడిటర్ ఎవరు?

టీడీపీ కేంద్ర కార్యాలయానికి సీఐడీ.. 2

పార్టీ సెక్రటరీ పేరిట నోటీసులు

మంచిమాట

వేలాది వ్యర్థమైన మాటలు వినటం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే మంచి మాట ఒక్కటి చాలు.

శుభోదయం

స్టాలిన్‌కు సుప్రీం కోర్టు షాక్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: తమిళనాడు ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. రాష్ట్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ర్యాలీలపై మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ స్టాలిన్ సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో తమిళనాట ఆర్ఎస్ఎస్ ర్యాలీలను నిర్వహించుకునేందుకు మార్గం సుగమమైంది. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తమిళనాడు వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించాలని ఆర్ఎస్ఎస్ గతేడాది అక్టోబరులో భావించింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి కోరగా.. భద్రతా కారణాల రీత్యా స్టాలిన్ సర్కారు అందుకు నిరాకరించింది. దీంతో ఆర్ఎస్ఎస్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతేడాది నవంబర్‌లో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఆర్ఎస్ఎస్ ర్యాలీలకు అనుమతినిచ్చింది. అయితే ఇందుకు కొన్ని షరతులు విధించింది. 60 ప్రతిపాదిత ప్రాంతాల్లో నుంచి 44 చోట్ల మాత్రమే ర్యాలీలు నిర్వహించుకోవాలని, అది కూడా ఇండోర్ స్టేడియాలు, హాళ్లలోనే సభలు ఏర్పాటు చేసుకోవాలని సింగిల్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది.అయితే, దీనిపై ఆర్ఎస్ఎస్ డివిజన్ బెంచ్‌కు వెళ్లగా.. నవంబరు నాటి ఉత్తర్వులను కోర్టు పక్కనబెట్టింది. ఎలాంటి షరతులు లేకుండా ర్యాలీలు నిర్వహించేందుకునేందుకు అనుమతినిస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 10న డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. దీంతో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మద్రాసు హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది. ఆర్ఎస్ఎస్ ర్యాలీలను తాము పూర్తిగా వ్యతిరేకించట్లేదని, అయితే నిఘా వర్గాల హెచ్చరికల దృష్ట్యా ప్రతి వీధిలో ర్యాలీలు నిర్వహించుకునేందుకు తాము అనుమతినివ్వలేదని సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. స్టాలిన్ సర్కారు పిటిషన్ను కొట్టేసింది. ఆరోగ్యకర ప్రజాస్వామ్యానికి ఇలాంటి ర్యాలీలు, ఆందోళనలు ముఖ్యమని పేర్కొంటూ మద్రాసు హైకోర్టు తీర్పును సమర్థించింది. తమిళనాడులో ఆర్ఎస్ఎస్ ర్యాలీలు నిర్వహించుకోవచ్చని తెలిపింది.

ముగింపు దశకు కరోనా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న తరుణంలో ఈసీఎంఆర్ మాజీ సైంటిస్ట్ డాక్టర్ రమన్ గంగాఖేడ్కర్ కీలక విషయాలు వెల్లడించారు. కరోనా వైరస్ ముగింపు దశకు చేరుకుందని, ప్రజలు తీవ్ర భయాందోళనకు గురికావాల్సిన అవసరంలేదని చెప్పారు. అయితే వైరస్ను నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు మాత్రం పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. కరోనా వైరస్ వివిధ రకాలుగా రూపాంతరం చెంది(మ్యుటేషన్లు) బలహీన పడుతోందని డా.గంగాఖేడ్కర్ పేర్కొన్నారు. ఇప్పుడు వైరస్ సోకిన వారికి స్వల్ప లక్షణాలే కన్పిస్తున్నాయని, తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరాల్సిన సందర్భాలు చాలా తక్కువగా ఉంటున్నాయని చెప్పారు. ఇంకా కొన్ని మ్యూటేషన్ల అనంతరం కరోనా పూర్తిగా కనుమరుగయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

ఎక్స్‌బీబీ.1.16 వేరియంట్‌పై..

ఈ ఏడాది జనవరిలో తొలిసారి వెలుగుచూసిన ఎక్స్‌బీబీ.1.16 వేరియంట్ కూడా అంత ప్రమాదకరం కాదని డా.గంగాఖేడ్కర్ పేర్కొన్నారు. గత మూడు నెలల్లో దేశంలో కరోనా కేసులు ఆందోళనకర స్థాయిలో నమోదుకాకపోవడమే ఇందుకు నిదర్శనం అన్నారు. 'ఎక్స్‌బీబీ.1.16 అనేది రీకాంబినెంట్ వైరస్. ఇది మానవ శరీరంలో అనుకోకుండా తయారవుతుంది. రెండు వేర్వేరు వేరియంట్లు మానవ శరీరంలోకి ప్రవేశించినప్పుడు, పునరుత్పత్తి సమయంలో జన్యు పదార్థం మిక్స్‌అప్ అయినప్పుడు అవి తయారవుతాయి.' అని ఆయన వివరించారు.

బూస్టర్ డోసులు, మాస్కులు

దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నందున ఇంకా బూస్టర్ డోసు టీకా తీసుకోని వారు, ఆలస్యం చేసిన వారు ఎవరైనా ఉంటే వెంటనే తీసుకోవాలని డాక్టర్ సూచించారు. అలాగే ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని చెప్పారు. పిల్లలు అనారోగ్యానికి గురైతే వాళ్లను స్కూళ్లకు అసలు పంపవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఒకవేళ వారికి సోకింది కరోనా అయితే అది ఇతర విద్యార్థులకు, టీచర్లకు, సిబ్బంది సోకి మరింత మందికి వ్యాప్తి చెందుతుందని హెచ్చరించారు.

అన్నదాతలకు చల్లటి కబురు

(మొదటిపేజీ తరువాయి)

వాయువ్య భారతదేశం, పశ్చిమ, మధ్య, ఈశాన్య ప్రాంతాలలో సాధారణం నుండి సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ద్వీపకల్ప ప్రాంతాలను ఆనుకుని ఉన్న తూర్పు, ఈశాన్య ప్రాంతాలు, వాయువ్య ప్రాంతాల్లో సాధారణ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎల్‌నినో పరిస్థితులు వర్షాకాలం సమయంలో వచ్చే అవకాశాలున్నాయని, ద్వితీయార్థంలో దీని ప్రభావం ఉండే అవకాశాలు ఉన్నట్లు భారత వాతవారణ శాఖ తెలిపింది.ఒక వేళ ఎల్-నినో మరింత బలపడితే ఉత్తర భారతంలోని పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాల్లో సీజన్ రెండో భాగంలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉంది. పసిఫిక్, హిందూ మహాసముద్రాల్లోని సముద్ర ఉపరిత ఉష్ణోగ్రత భారత రుతుపవన వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి.

2024లో బీజేపీదే అధికారం

(మొదటిపేజీ తరువాయి)

300 సీట్లకు పైగా గెలుపొందడం ద్వారా మూడోసారి నరేంద్రమోదీ ప్రధాని అవుతారని అన్నారు. ఈశాన్య రాష్ట్రాలు కాంగ్రెస్ కు కంచుకోటగా భావించబడేదని, అయితే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర జరుగుతున్న సందర్భంలో కూడా ఇటీవల జరిగిన మూడు ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని, కాంగ్రెస్ పనితీరు అర్థం అవుతోందని అన్నారు. మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల్లో త్రిపురలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, మిగతా రెండు రాష్ట్రాల్లో మిత్రపక్షాలతో కలిసి అధికారంలో ఉంది. రాహుల్ గాంధీ యూకే పర్యటనలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. భారత దేశాన్ని, ఇతర దేశాలకు వెళ్లి అవమానిస్తున్నాడని, అబద్ధాలు చెబుతూ దేశం, ప్రభుత్వం పరువు తీస్తున్నాడని, ఈశాన్య రాష్ట్రాల్లో కాంగ్రెస్ పతనం అయినట్లే దేశవ్యాప్తంగా కూడా తుడిచిపెట్టుకుపోతుందని ఆయన అమిత్ షా అన్నారు. ప్రధాని మోదీని ఎంత విమర్శిస్తే, అంతగా బీజేపీ అభివృద్ధి చెందుతుందని అన్నారు. వివాదాస్పద సాయుధ దళాల(ప్రత్యేక అధికారాలు) చట్టం 1958 లేదా అఊఖ్కిఅని అస్సాంలోని 70 శాతం ప్రాంతం నుండి తొలగించామని, బోడోలాండ్, కర్బీ అంగ్లాంగ్ ప్రాంతాలు శాంతియుతంగా ఉన్నాయని, దాని పొరుగు ప్రావిన్సులతో రాష్ట్ర సరిహద్దు వివాదాలు పరిష్కరించబడుతున్నాయని అమిత్ షా చెప్పారు. గతంలో అస్సాం ఆందోళనలకు, ఉగ్రవాదానికి ప్రసిద్ధిగా ఉండేదని కానీ ఇప్పుడు శాంతి నెలకొందని ఆయన అన్నారు.

'నా అధికారాల జోలికి రావొద్దు

(మొదటిపేజీ తరువాయి)

17న సీజేఐ ధర్మాసనం విచారించనున్న పిటిషన్‌పై ముందస్తు విచారణ జరిపించేందుకు ఓ న్యాయవాది ప్రయత్నించారు. ఈ క్రమంలోనే ఆ పిటిషన్‌ను మరో ధర్మాసనం ముందుకు తీసుకెళ్లేందుకు అనుమతినివ్వాలని ఆ లాయర్.. సీజేఐని కోరారు. దీంతో జస్టిస్ చంద్రచూడ్ అసహనానికి లోనయ్యారు. ''మీ కేసు విచారణ 17వ తేదీన లిస్ట్ అయి ఉంది. ఇప్పుడు 14వ తేదీ కోసం మరో ధర్మాసనం ముందుకు వెళ్తానని చెబుతున్నారు. నా దగ్గర ఇలాంటి ట్రిక్స్ పనిచేయవు. మీ కేసు విచారణ 17వ తేదీనే చేపడతాం. అంతే..!'' అని సీజేఐ స్పష్టం చేశారు. దీంతో ఆ న్యాయవాది సీజేఐకు క్షమాపణలు తెలిపారు. దీనికి జస్టిస్ చంద్రచూడ్ బదులిస్తూ.. ''మీ క్షమాపణలను అంగీకరిస్తున్నాం. అయితే నా అధికారాలను సవాల్ చేసేందుకు ప్రయత్నించకండి. నా అధికారాల జోలికి రావొద్దు'' అని గట్టిగా చెప్పారు. కాగా.. చీఫ్ జస్టిస్ గతంలోనూ ఓ సీనియర్ న్యాయవాది తీరుపై ఇలాగే మండిపడ్డారు. గత నెలలో ఓ కేసు విచారణను ఒక తేదీన చేపట్టాలని ఆ సీనియర్ న్యాయవాది పట్టుబట్టగా సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ''నన్ను బెదిరించాలని చూడకండి. మీ బెదిరింపులకు నేను లొంగను'' అని చెప్పారు.

అదానీ కోసం తెలుగు రాష్ట్రాలు బలి

హైదరాబాద్, ఏప్రిల్ 11 (మనం న్యూస్): వైజాగ్ స్టీల్ ప్లాంట్ టేకోవర్‌పై బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలపై మంత్రి కేటీఆర్ సీరియస్ అయ్యారు. విశాఖ ఉక్కు విషయంలో చూపిస్తున్న ఉత్సాహం బయ్యారం విషయంలో ఎందుకు చూపిస్తలేరని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు అడుగుతున్న ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. విషయం పరిజ్ఞానం లేని ఆయనకు చెబితే ఓ బాధ.. చెప్పకుంటే ఓ బాధ అని మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆయనకు వచ్చిన సందేహం మరెవరికీ రావొద్దనే ఉద్దేశంతో దీనిపై పూర్తి వివరణ ఇచ్చారు.

'మీరు విశాఖ ఉక్కు విషయంలో చూపిస్తున్న ఉత్సాహం.. బయ్యారం విషయంలో ఎందుకు లేదు అని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాట్లాడినట్లుగా ఇవాళ పత్రికల్లో చూశా. ఆయనకేమో విషయ పరిజ్ఞానం లేదు. విషయం తెలియదు. ఆయనకు చెబితే ఒక బాధ.. చెప్పకపోతే ఒక బాధ. ఆయన విచిత్రమైన మనిషి. ఎప్పుడు ఏం మాట్లాడతాడో.. ఎలా మాట్లాడతాడో.. ఎందుకు మాట్లాడుతాడో అర్థం కాదు. కానీ ఆయన లేవనెత్తిన ప్రశ్న.. వేరేవాళ్లకు వస్తే వారికి అయినా సమాధానం చెప్పాల్సిన బాధ్యత మామీద ఉంది.' అంటూ దాని వెనుక ఉన్న అసలు విషయాన్ని క్షుణ్ణంగా వివరించారు. 'విశాఖ ఉక్కుకు, బయ్యారం స్టీల్ ప్లాంట్‌కు మధ్య ఉన్న ముఖ్యమైన సంబంధం బైలదిల్లాలో ఉండే ఐరన్ ఓర్. బైలదిల్లా అనేది ఛత్తీస్‌గఢ్ నుంచి ఒడిశా దాకా వ్యాపించిన ఐరన్ ఓర్ గని. ఇది చాలా పెద్ద గని. 134 కోట్ల మెట్రిక్ టన్నుల ఐరన్ ఓర్ ఉన్న గని బైలదిల్లా. భౌగోళికంగా చూస్తే ఇది బయ్యారం నుంచి 150-160 కిలోమీటర్ల దూరంలో ఉంది. వైజాగ్ నుంచి 600 కిలోమీటర్ల దూరంలో ఉంది. బైలదిల్లాలో నాణ్యమైన ఐరన్ ఓర్ ఉందని కేంద్ర ప్రభుత్వ సంస్థలే తేల్చిచెప్పాయి' అని తెలిపారు.

బయ్యారం గురించి 2014 నుంచి అడుగుతూనే ఉన్నాం

2014లో రాష్ట్రం ఏర్పడినప్పుడు బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో వివరంగా చెప్పారు. అదేవిధంగా కడపలో కూడా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా అక్కడ స్టీల్ ప్లాంట్ పెట్టే అవకాశాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు. తెలంగాణలోని బయ్యారం గురించి మేం అడగగలం కాబట్టి.. 2014 నుంచి అడుగడుగున ప్రశ్నిస్తూ వస్తున్నాం. దీని గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని సీఎం కేంద్రానికి ఉత్తరాలు రాశారు. పరిశ్రమల మంత్రిగా కొన్నిరోజులు మైన్స్ డిపార్ట్మెంట్ చూసిన సమయంలో కేంద్రమంత్రులను కలిశా. వీరేంద్ర చౌదరి స్టీల్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు ఎన్ఎండీసీ 50వ వార్షికోత్సవానికి వస్తే హైదరాబాద్లోనే అడిగాం. బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఎందుకు పెడతలేరని అడిగితే.. సాధ్యాసాధ్యాలను పరిశీలిద్దాం. కానీ కొత్తగూడెంలో ఒక ప్లాంట్ పెడదాం. ఇంకో దగ్గర ఇంకో పరిశ్రమ పెడదామంటూ చెప్పుకొచ్చారు. జూన్ 2018లో స్వయంగా ప్రధాని మోదీని కలిసి బయ్యారం గురించి మాట్లాడినం.

ప్రధాని మోదీకి కూడా వివరించాం

బయ్యారం గురించి మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని దానిపై వివరించాం. బయ్యారం ఎక్కడైతే ఉందో అక్కడ దొరికే ఐరన్ ఓర్‌లో గ్రేడ్ ఉందని.. ఫెర్రస్ నాణ్యత 64 శాతం ఉంది కాబట్టి సాధ్యం కాదని మీ వాళ్లు తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పా. కానీ బయ్యారం నుంచి 150-160 కిలోమీటర్లలోపే బైలదిల్లా ఉంది. బైలదిల్లా నుంచి మొత్తం ఫారెస్టే ఉంది. కాబట్టి మనం ఒక స్లరీ పైప్లైన్ వేసుకోవచ్చు. స్లరీ పైప్లైన్ వేయడంలో 50 శాతం వాటా తెలంగాణ ప్రభుత్వం కూడా భరిస్తుంది. బయ్యారంలో ప్లాంట్ పెడితే 15, 20వేల మంది మా గిరిజన బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. తెలంగాణకు ఆదాయం వస్తుంది. ఒక వెనుకబడిన ప్రాంతానికి ఫ్యాక్టరీ వస్తుంది. మీరిచ్చిన మాట నిలబెట్టుకున్నట్టు అవుతుంది. అని 2018లో స్వయంగా ప్రధాని మోదీని కలిసి విజ్ఞప్తి చేశా. మొత్తం వివరాలను సమర్పించా. అప్పటికే ముఖ్యమంత్రి, అధికారుల బృందాలు కలిసి చెప్పాయి.

ఇదీ అసలు కుట్ర

కానీ దీని వెనుక జరుగుతున్న కుట్రను అర్థం చేసుకోలేకపోయాం. ఒక కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చికుక్క అని ముద్ర వేయాలి. ఆ తర్వాత అది పిచ్చికుక్క కాబట్టి కాల్చి చంపినమంటే ఎవరూ ఏమనరు కాబట్టి ఖతం చేయాలి. బైలదిల్లా విషయంలో కూడా ఇదే ఎజెండా. బయ్యారం విషయంలో కేంద్ర ప్రభుత్వం మాట ఇచ్చిందని మొదలుపెట్టగానే.. దీనివెనుక ఉన్న పాత్రధారులు, సూత్రధారులు కదిలారు. 2018 సెప్టెంబర్‌లో బైలదిల్లా ఐరన్ ఓర్ మైనింగ్ ప్రైవేటు లిమిటెడ్ పేరుతో అదానీ ఒక కంపెనీని తెరిచింది. అంతకంటే ముందే కొంచెం కథ నడిచింది. జపనీస్ స్టీల్ మిల్స్‌కు, దక్షిణ కొరియాకు చెందిన పోస్కో కంపెనీకి బైలదిల్లా నుంచి ఐరన్ ఓర్ సప్లై చేస్తామని 2018 ఏప్రిల్‌లో కేంద్ర కేబినెట్ ఓ నిర్ణయం తీసుకుంది. బైలదిల్లాలో ఐరన్ ఓర్ మైనింగ్ స్టార్ట్ చేస్తున్నామని చెప్పింది. ఆ వెంటనే అదానీ ఈ కంపెనీని తెరిచాడు. ఇక్కడి మైనింగ్‌ను పోస్కోకు ఇస్తామని చెప్పంగనే.. వాళ్లను కలిసి 40వేల కోట్లు (5 బిలియన్ డాలర్లు) పెట్టుబడితో గుజరాత్‌లోని ముంద్రాలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ కంపెనీ పెడుతున్నా అని అదానీ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో పోస్కో కంపెనీ వైజాగ్‌లో స్టీల్ ప్లాంట్ పెడుతుందా అని ఆంధ్రప్రదేశ్ ఎంపీ విజయసాయిరెడ్డి 2021 అక్టోబర్‌లో పార్లమెంట్లో ఒక ప్రశ్న అడిగిండు. దానికి పోస్కో కంపెనీ ఆలోచన చేస్తుందని కేంద్రం సమాధానమిచ్చింది. 2019 అక్టోబర్‌లో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి వచ్చి పరిశీలించారు. అక్కడ ఉక్కు ఫ్యాక్టరీ పెట్టే ఆలోచనలో ఉన్నారని కేంద్రం బదులిచ్చింది.

అదానీ కోసం రెండు తెలుగు రాష్ట్రాలకు చావుదెబ్బ

ఇక్కడ ఫైనల్ స్టోరీ ఏంటంటే.. బైలదిల్లా నుంచి బయ్యారానికి ఐరన్ ఓర్ ఇస్తే అదానీకి నష్టం. అటు వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు సప్లై చేస్తే.. ముంద్రాలో అదానీ పోస్కో పెట్టాలని సంకల్పించిన ప్లాంట్‌కు నష్టం. అందుకే ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టుగా ఒక బైలదిల్లాను అదానీకి కట్టబెట్టడంతో రెండు తెలుగు రాష్ట్రాలను చావుదెబ్బ తీసింది. బయ్యారంలో స్టీల్ ప్లాంట్ పెడదామంటే అదానీకి మన జుట్టు ఇవ్వాలి. అదానీ, మోదీ చెప్పినట్లు వినాలి. అట్లయితే బయ్యారంలో పెట్టొస్తది. అందుకే వాళ్లు పెట్టమని అంటున్నారు. అది ఎందుకు అమ్మకానికి పెట్టిర్రు అంటే.. గనులు ఇవ్వక, కేటాయింపులు చేయక.. ఇవ్వాల్సిన ఐరన్ ఓర్ ఇవ్వక దాన్ని బలవంతంగా నష్టాల్లోకి నెట్టారు. బైలదిల్లా నుంచి డైరెక్ట్‌గా ఐరన్ ఓర్ ఇస్తే వైజాగ్ స్టీల్ కూడా నడుస్తుంది. కానీ ఇయ్యరు. ఇవ్వకుండా అదానీకి కట్టబెట్టి వైజాగ్ పొట్టకొట్టారు.

నేను చెప్పింది తప్పయితే పరువు నష్టం దావా వేయండి

బయ్యారం నుంచి బైలదిల్లా 150-160కిలోమీటర్లు. బైలదిల్లా నుంచి వైజాగ్ 600 కిలోమీటర్లు. అదే ముంద్రాకు 1800 కిలోమీటర్లు. ఇక్కడ ఫీజబుల్ కాదు.. కానీ తవ్వి 1800 కిలోమీటర్లు తీసుకెళ్తే ఫీజబుల్ ఎట్లయితది. ఇక్కడ ఉండే అజ్ఞాన బీజేపీ నాయకులు అర్థం చేసుకోకపో వచ్చు.. అర్థమైనా అదానీ కోసం నోరు మూసుకోవచ్చు. ఎందుకంటే వీళ్లు అజ్ఞాని, ఆయన ఆదానీ.. డెడ్లీ కాంబినేషన్. వీళ్లు అర్థం చేసుకోకపోయినా తెలుగు ప్రజలు అర్థం చేసుకోవాలి. వైజాగ్ పొట్టకొడుతున్నది ప్రధాని, అదానీ.. బయ్యారం ఎండబెడుతున్నది కూడా ప్రధాని, ఆదానీయే. ఇక్కడ ఉండే అజ్ఞానికి.. ఆ ఆదానికి సంబంధం మాకు అవసరం లేదు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకమే

(మొదటిపేజీ తరువాయి)

నిలిచింది మా పార్టీ, మా ప్రభుత్వం కార్మికుల పక్షానే ఉందని పేర్కొన్నారాయన.కేంద్రం నడపలేని స్టీల్ ప్లాంట్‌ని ఓ రాష్ట్రం నిర్వహించగలదా? అని ప్రశ్నించారాయన. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకం. అసలు కొనడం అనే మాటే ఉత్పన్నం కాదు. బీజేపీ, బీఆర్ఎస్‌లు రాజకీయంలో భాగంగా వాళ్లు చేసేది చేస్తున్నారు. తెలంగాణ కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని మాత్రమే చెప్తోంది అని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అనేది స్టీల్ ప్లాంట్ ప్రయివేటికరణకు వ్యతిరేకమా? అనుకూలమా? అనేది స్పష్టం చేయాలని మంత్రి అమర్నాథ్ డిమాండ్ చేశారు.ఒకవేళ వ్యతిరేకమైతే.. బీఆర్ఎస్ బిడ్డింగ్లో ఎలా పాల్గొంటోందన్నారాయన. ఏడాదిన్నర క్రితం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక మెమోరాండం ఇచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిడ్డింగ్ లో పాల్గొనే అవకాశం లేదు. అసలు బీఆర్ఎస్ స్టాండ్ ఏంటి? అధికారులు లేదంటే ప్రభుత్వం సమాధానం చెప్పాలి. స్టీల్ ప్లాంట్ కాపాడుకోవాలనేది మా స్టాండ్. ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకం. సీఎం వైఎస్ జగన్ కూడా ప్రధాన మంత్రి మోదీకి ఇదే చెప్పారు. విశాఖ ఉక్కు..ఆంధ్రుల హక్కు..ఇదే మా నినాదం అని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేతిలోని సంస్థ ఆధారంగా.. మా మీద(వైఎస్సార్సీపీ ప్రభుత్వం) దుష్ప్రచారం చేయడం దారుణం. చంద్రబాబు 64 ప్రభుత్వ సంస్థలు అమ్మితే ఏం చేసింది అని ఈనాడు తీరును ఎండగట్టారాయన.

లోకేశ్ పాదయాత్ర ఓ కామెడీ షో

తిరుపతి, ఏప్రిల్ 11 (మనం న్యూస్): టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్ర పై తెలుగు అకాడమీ చైర్ పర్సన్, వైసీపీ నేత లక్ష్మీ పార్వతి అన్నారు. మంగళవారం తిరుపతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. లోకేశ్ పాదయాత్ర రోజు రోజుకూ కామెడీ అవుతుందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష పార్టీ టీడీపీ రోజు రోజుకు దిగజారిపోతుందని ఆమె విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు మీరు ఏంచేశారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఏమీ రాని దద్దమ్మ, ఒక్క చోట గెలవని వ్యక్తి సీఎం జగన్ ను విమర్శిస్తున్నారని ఆమె లోకేశ్ పై మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలు చెప్పకుండా, బూతులు తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. అమరావతిలో ఇన్సైడర్ పేరుతో మోసాలు చేశారని, పోలవరం పేరుతో టీడీపీ హయాంలో అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. 98 శాతం ఇచ్చిన హామీలు అమలు చేసిన ఏకైక ప్రభుత్వం వైసీపీ అని లక్ష్మీపార్వతి అన్నారు. సోషల్ మీడియాలో పనికి మాలిన వారిని పెట్టుకుని వారిని పోషిస్తున్నారని, వారు మహిళలను కించపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. టీడీపీ పాలనలో సీబీఐ రాకూడదని తీర్మానాలు చేశారని గుర్తుచేశారు. దుబాయ్, స్విట్జర్లాండ్‌లో చంద్రబాబు ఐదు లక్షలు కోట్లు దాచి పెట్టారని ఆరోపించారు. ఈ నల్లధనం స్వదేశానికి రప్పించాలని లక్ష్మీపార్వతి డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ ఈ నల్లధనం బయటకు తీసుకురావాలని ఆమె కోరారు. పవన్ కల్యాణ్ పుస్తకాలు చదువుతున్న జ్ఞానం ఎక్కడకి పోయిందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడితే ఆరు నెలలైనా అర్థం కావడం లేదన్నారు. హిందూపురం ప్రజలకు సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని, సైకో ఎవరో తేల్చుకోవాలన్నారు. పనికిమాలిన పనులు చేస్తున్న చంద్రబాబు సైకో అని ఆమె విమర్శించారు. చంద్రబాబు పాపాలు పండి పోయాయని, చివరి దశకు చేరుకున్నాయని లక్ష్మీ పార్వతీ మండిపడ్డారు.

తెలుగు అకాడమీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

తెలుగు అకాడమీకి పూర్వ వైభవం తీసుకొస్తామని లక్ష్మీ పార్వతి తెలిపారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్సిటీలను వదిలేశారు చంద్రబాబుపై మండిపడ్డారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి చొరవతో 2019లో తెలుగు సంస్కృత అకాడమీని తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు నిర్ణయించాలి తెలిపారు. తెలుగు అకాడమీ స్థాపించిన తర్వాత ఇంటర్మీడియట్ పుస్తకాలు ముద్రించామని, ప్రతి రాష్ట్రంలో సంస్కృత అకాడమీ ఉండటంతో ఏపీలో తెలుగు - సంస్కృతము అకాడమీ ఏర్పాటు చేశామన్నారు. తెలుగు అకాడమీకి పూర్వ వైభవం తీసుకురావడానికి అహర్నిశలు పాటుపడతాం అన్నారు లక్ష్మీపార్వతి.

126 మండలాల్లో వడగాల్పులు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అంబేద్కర్ పేర్కొన్నారు. ఇక, రేపు తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు నాలుగు ఉండగా.. అందులో అల్లూరి జిల్లా కూనవరం మండలం, కాకినాడ జిల్లా కోటనందూరు, అనకాపల్లి జిల్లా గొలుగొండ, నాతవరం, మండలాల్లో తీవ్రవడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది.మరోవైపు.. వడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు 126 మండలాల విషయానికి వెళ్తే.. అల్లూరి జిల్లా 9, అనకాపల్లి 14, తూర్పు గోదావరి 16, ఏలూరు 5, గుంటూరు 6, కాకినాడ 12, కోనసీమ 1, కృష్ణా 6, ఎన్టీఆర్ 14, పల్నాడు 1, మన్యం 11, శ్రీకాకుళం 7, విశాఖ 3, విజయనగరం 18, వైయస్సార్ 3 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇక, మంగళవారం అనకాపల్లి 5, కాకినాడ 3 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీసాయి.. అల్లూరి 3, అనకాపల్లి 7,ఏలూరు 4, కాకినాడ 3, కృష్ణా 2, ఎన్టీఆర్, పల్నాడు, విశాఖ, విజయనగరం లో ఒక్కొక్క మండలంలో వడగాల్పులు నమోదైనట్టు విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.

వడదెబ్బకు ప్రథమ చికిత్స ఇలా.. వడదెబ్బ తగిలిన వ్యక్తిని ముందుగా నీడ ఉండే ప్రదేశానికి తీసుకెళ్లి.. ఆ తర్వాత అతడి శరీరాన్ని చల్లటి నీటిలో ముంచిన తడిగుడ్డతో తుడవండి. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు ఇలా చేయండి. అనంతరం అతడిని చల్లని గాలి తగిలే ప్రదేశంలో ఉంచి గ్లూకోజ్/మజ్జిగ/ఓఆర్ఎస్ తాగించండి. ఇక వడదెబ్బ వల్ల అపస్మారక స్థితికి చేరిన వ్యక్తికి నీరు తాగించవద్దు. వీలయినంత త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లండి. కాగా, ఎండాకాలంలో పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

స్టీల్ ప్లాంట్‌పై దిక్కుమాలిన రాజకీయాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉందా అనేది గమనించరా? అని నిలదీసిన ఆయన.. పరిమితమైన కార్యకలాపాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది.. అయినా దిక్కు మాలిన రాజకీయాలు చేస్తున్నారు అంటూ ఫైర్ అయ్యారు.. ప్రైవేటీకరణ ఛాంపియన్ చంద్రబాబు అని చిన్న పిల్లలను అడిగినా చెబుతారంటూ ఆరోపణలు గుప్పించారు. ప్రైవేట్టైజేషన్ ఏ సక్సెస్ స్టోరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు తన మనసులో మాట చెప్పారు.. ఈ పుస్తకంలో సంస్కరణ పేరుతో ఎన్ని ప్రభుత్వ సంస్థలను మూసేశాడో వివరించారని వ్యాఖ

నిర్విఘ్నంగా గడప గడపకు మన ప్రభుత్వం

కుప్పం, ఏప్రిల్ 11, మనం న్యూస్ : కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ గౌడప్ప నూరు,పెద్ద బోగ్గులపల్లి గ్రామాల్లో 121వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కెఆర్‌జె భరత్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్దిని పేదలకు, రైతులకు వివరిస్తూ కార్యక్రమం కొనసాగుతోంది. ఇదే సందర్భంలో గౌశాసన మండలి సభ్యులు శ్రీ.ఖ=జీ భరత్ ప్రజలు చెప్పిన సమస్యలు ఓపిగ్గా వింటూ వారికి సమాధానం చెబుతూ, వాటికి పరిష్కార మార్గాలు చూపుతూ తగు ఆదేశాలు జారీ చేస్తున్నారు. సీఎం జగనన్నకే మా ఆశీస్సులు అంటూ ప్రతి గడపలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11, మనం న్యూస్ : ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలనుశ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ మరియు స్నేహ భారత్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యం లో మున్సిపల్ ఆఫీస్ హల్ నందు ఘనంగ మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషన్ బాలాజీ నాయక్ పాల్గొన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రభావంతమైనటువంటి కార్యక్రమాలను బాధ్యతగా చేపట్టి సమాజంలో మార్పు తీసుకురావాలని తెలిపారు, శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణ రెడ్డి మాట్లాడుతూ 190 సంవత్సరాల క్రితమే గొప్ప సామాజిక మార్పులు తీసుకుని సమాజం చేత మహాత్మా అనిపించుకున్న ఘనుడు జ్యోతిరావు పూలే అని కొని ఆడారు, స్నేహభారత్ శంకర్ మాట్లాడుతూ సమాజంలో సామాజిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం, సమాజంలోని అన్ని వర్గాల్లో ఉన్నటువంటి స్త్రీలకు , విద్యను అందించడం, వితంతు పునర్వివాహాన్ని జరిపించడం, పునరావాసం కేంద్రాలు నెలకొల్పడం, కులతత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం, సత్యశోధక సమాజ నిర్మాణం, సమాజంలోని బడుగు బలహీన వర్గాలకే కాకుండా, అన్ని వర్గాలకు, సమన్యాయాన్ని, నెలకొల్పి ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన మహాత్మ జ్యోతిరావు పూలే యొక్క జీవితం ఆదర్శంగా తీసుకుని, ఆచరణాత్మకమైనటువంటి కార్యక్రమాలు చేపట్టాలని అదే వారికి నిజమైనటువంటి నివాళులు అని ఉద్ఘాటించారు, సమాజంలో సామాజిక మార్పు జరగాలి అంటే స్నేహం, సౌభ్రా తత్వాల ద్వారా సాధ్యమని శ్రీరామ్ అల్లూరయ్య తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, కుమార్ యాదవ్ భారత్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పూలేని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

–ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11, మనం న్యూస్ : శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపుమధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిరావుపూలే జయంతి వేడుకలను శ్రీ కాళహస్తి పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నందు.మహాత్మా జ్యోతిరావు 197వ జన్మదిన వేడుకలనుఘనంగా నిర్వహించారు.మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికిపుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...ఆర్థిక అసమానా లతను తొలగించడానికి విద్యను ఒక సాధనంగా ఉపయోగించిన మహాత్మజ్యోతిరావుపూలే సమాజంలోని అట్టడుగు వర్గాల కోసం పూలే కృషి చేశారన్నారు.మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శిగ నిలిచిన, పూలే ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడాలన్నారు.

మున్సిపాలిటీలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం

కుప్పం, ఏప్రిల్ 11, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ ఆఫీసులో కీర్తిశేషులు మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించిన కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ మొదటి వైస్ చైర్మన్ మునస్వామి , నూతన కమిషనర్ నరసింహ ప్రసాద్ ,కార్యక్రమంలో మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు కుప్పం మున్సిపాలిటీ కమిషనర్ నరసింహ ప్రసాద్ ని ముఖ పరిచయం కోసం కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ మరియు మొదటి వైస్ చైర్మన్ మునుస్వామి , రెండవ వైస్ చైర్మన్ హఫీజ్ మున్సిపల్ స్టాఫ్, మరియు మున్సిపల్ సెక్రటేరియట్ సిబ్బందిని పరిచయం చేస్తూ భవిష్యత్తులో కార్యచరణల గురించి, మున్సిపాలిటీ అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది.

బీసీ సెల్ మండల అధ్యక్షునిగా ఈశ్వర్

కుప్పం, ఏప్రిల్ 11, మనం న్యూస్ : కుప్పం నియోజకవర్గ బీసీ సెల్ కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా కుప్పం మండలం బీసీ సెల్ అధ్యక్షులుగా ఎన్నికైన బంగానత్తం ఈశ్వర్ ను మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి త్రిలోక్ ఘనంగా సన్మానించడం జరిగింది.

మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో పనిచేయాలి

–జిల్లా కలెక్టర్ సహిలి షన్మోహన్

చిత్తూరు, ఏప్రిల్ 11, మనం న్యూస్ : మహాత్మ జ్యోతిబా పూలే స్ఫూర్తితో పని చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్,జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, స్థానిక ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు,నగరపాలక సంస్థ మేయర్ ఆముద,జెడ్పి వైస్ చైర్ పర్సన్ రమ్య, రాష్ట్ర మోదిలియర్ కార్పొరేషన్ ఛైర్మన్ సురేష్,చుడా చైర్మన్ పురుషోత్తమ్ రెడ్డిల తో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా

ఉందన్నారు.మహాత్మా జ్యోతి బా పూలే గారి స్ఫూర్తితో ప్రతిరోజు అందరం గుర్తు చేసుకుంటూ పనిచేయడం జరుగుతుందన్నారు. ఆయన నేర్పిన పాఠాలు, బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్ఫూర్తి గా తీసుకొని అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరం ప్రతి రోజు గుర్తు చేసుకుంటూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పని చేయడం జరుగుతుందని తెలిపారు.జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ అట్టడుగు బడుగు బలహీన వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు మహాత్మ జ్యోతిబా పూలే గారని తెలిపారు. మహిళ వికాసానికి మహిళలు చదువుకొని ముందుండాలన్న ఉద్దేశంతో భారతదేశంలోని మొట్టమొదటి గా మహిళలకు స్కూలు కల్పించి వారికి విద్యాభ్యాసం చేయడానికి మహాత్మా జ్యోతి బా పూలే గారి భార్యను ఉపాధ్యాయురాలుగా నియమించిన నాయకుడు జ్యోతిబా పూలేని తెలిపారు.చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిబా పూలే ని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో బీసీలు కూడా సమాన హక్కులు కల్పించిన నాయకుడు జ్యోతిబా పూలే అని తెలిపారు. ఈరోజు దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల స్థాయి లోను మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతిని ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. నగరపాలక సంస్థ మేయర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువు ఎంతో అవసరమని గుర్తించి మొదటిసారిగా మహిళలకుకొరకు పాఠశాలల ఏర్పాటు చేసిన ఘనత మహాత్మ జ్యోతిబా పులే గారిని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు కూడా మహిళల పేరుతోనే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర మోదిలియర్ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి బీసీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు.అంతకు ముందు పట్టణంలోని పి సి ఆర్ సర్కిల్ నందు ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి197 వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్, మేయర్,ఎమ్మెల్యే, జడ్పీ వైస్ చైర్ పర్సన్,చుడా ఛైర్మన్, రాష్ట్ర మోదిలి యార్ కార్పొరేషన్ ఛైర్మన్, బీసీ నాయకుల తో కలసి మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, వివిధ జిల్లా శాఖల అధికారులు బీసీ సంఘాల నాయకులు మరియు వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

14 నుండి 18వ తేదీ వరకు తిరుమలలో

హనుమత్ జయంతి ఉత్సవాలు

– మే 16న ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం

– పారాయణం, యాగంలో పాల్గొనేందుకు 60 మంది వేద పండితులు –ఈవో ఏవి.ధర్మారెడ్డి

తిరుపతి(టీటీడీ),ఏప్రిల్ 11, మనం న్యూస్: తిరుమలలో మే 14 నుండి 18వ తేదీ వరకు ఐదు రోజుల పాటు హనుమత్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు టీటీడీ ఈవో శ్రీ ఏవి.ధర్మారెడ్డి తెలిపారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఎస్విబిసి, ఇంజినీరింగ్, శ్రీవారి ఆలయం, అన్నప్రసాదం, ఇతర విభాగాల అధికారులు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఈవో ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో మంగళవారం ఈవో ఛాంబర్లో అన్ని విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఆకాశ గంగ వద్ద ఐదు రోజుల పాటు శ్రీ హనుమంతుని జన్మ విశేషాలు, ఆధ్యాత్మిక పరంగానే కాకుండా వైజ్ఞానిక కోణంలో కూడా ప్రముఖ పండితులతో ప్రసంగాలు ఏర్పాటు చేయాలన్నారు. తిరుమల వేద విజ్ఞాన పీఠంలో అఖండ పారాయణంతో పాటు, యాగం నిర్వహించేందుకు పండితులను ఆహ్వానించాలని ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కెవిఎస్ అవధానిని ఆయన ఆదేశించారు. ధర్మగిరితో పాటు ఎస్వీ వేద విశ్వవిద్యాలయం, జాతీయ సంస్కృత వర్సిటీ, ఎస్వీ ఉన్నత వేద అధ్యయనాల్లోని వేదపండితులు పాల్గొనాలని కోరారు.అనంతరం ఆహ్వానితులకు రవాణా, వసతి, దర్శనం తదితర సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఈఓ ఆదేశించారు.అఖండ పారాయణం మే 16న ఉదయం 6 నుండి రాత్రి 11 గంటల వరకు దాదాపు 18 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. సుందరకాండలోని మొత్తం 2872 శ్లోకాలను వేద పండితుల సమూహంగా పటిస్తారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల కోసం ఈ కార్యక్రమాన్ని ఎస్విబిసిలో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు.భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలోని అంజనాద్రి ఆకాశ గంగ, నాద నీరాజనం వేదికలపై ప్రతిరోజూ అన్నమాచార్య, దాససాహిత్య, హెచ్డిపిపి ప్రాజెక్టు కళాకారులచే ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జెఈవో శ్రీమతి సదా భార్గవి, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులలో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, ఎస్విబిసి సి ఈ వో షణ్ముఖ్కుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్ రెడ్డి, ఎస్వివియు విసి రాణిసదాశివమూర్తి, ఎన్ఎస్యు విసి కృష్ణమూర్తి, రవాణా శాఖ జిఎం శేషారెడ్డి, హెచ్డిపిపి సెక్రటరీ శ్రీనివాసులు, హిందూ ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజగోపాల్, అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరెక్టర్ విభీషణశర్మ,పబ్లికేషన్స్ స్పెషల్ ఆఫీసర్ రామరాజు, ఇతర అధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న కుప్పం సమాచారం సొసైటీ సభ్యులు

కుప్పం, ఏప్రిల్ 11, మనం న్యూస్ : కుప్పం సమాచారం సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటేష్ కుటుంబానికి నెల రోజులకు అవసరమైన నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కుప్పం మండలం, కమతమురు పంచాయతీ, గుండ్లపల్లి గ్రామంలో వుంటున్న వెంకటేష్ కు 7 నెలల క్రితం కడుపు నొప్పితో బాధపడుతూ తిరుపతిలో ఆపరేషన్ చేయడం జరిగింది. ఇంకా పూర్తిగా కోలుకోవడానికి 6 నెలలు సమయం పడుతుందని డాక్టర్లు తెలిపారు. కుటుంబ పెద్ద దిక్కుగా ఉన్న వెంకటేష్ కు అనారోగ్యంతో ఉండడంతో కుటుంబ పోషణకు కష్టమవుతుందని సహాయం చేయాలని కుప్పం సమాచారం సొసైటీ వారికి తెలపడంతో స్పందించిన కుప్పం సమాచారం సొసైటీ సభ్యులురోజులకు అవసరమైన నిత్యావసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగాకుప్పం సమాచారం సొసైటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమస్యలో ఉన్న వారిని గుర్తించి, ఎవరికి తోచిన సహాయం వారు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజువేలు, ఏజాస్, మతీన్, గని, కృష్ణ, లాలు, సురేష్, ఖలీమ్, ఇస్మాయిల్,ఈశ్వర్,దేవ, షబ్బీర్, వినోద్, ప్రవీణ్,గురుస్వామి, కిషోర్, కృష్ణచారి,సంతోష్,సోమ,అంజెత్,మంజునాథ్ పాల్గొన్నారు.

సామజిక న్యాయ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే

– సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

చిత్తూరు, ఏప్రిల్ 11, మనం న్యూస్: సమాజంలో అన్ని వర్గాల ప్రజల సమానత్వాన్ని కాంక్షించి సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు అన్నారు. మంగళవారం చిత్తూరులో మహాత్మా జ్యోతిరావు పూలే గారి 197వ జయంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి సిపిఎం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే సమసమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసి, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి అని కొనియాడారు. వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, మహాత్మా పూలే కార్యాచరణ మహోన్నతమైనదని, కుల,లింగ వివక్షకు తావు లేకుండా అందరికీ విద్య, సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే విశ్వాసాన్ని నమ్మిన గొప్ప మేధావి అని ఆయన అన్నారు. అదేవిధంగా దేశంలో మహిళలకు విద్య ఉండాలనే సంకల్పంతో తన భార్యని దేశంలోనే మొట్టమొదట మహిళా ఉపాధ్యాయురాలిగా తయారుచేసి మహిళలకు విద్య అందించిన గొప్ప మేధావి అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

దళితులు, గిరిజనులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి.. – మండుటెండల్లో పూలే దీక్ష

నేడు రాష్ట్రంలో మహనీయుల కలలను నీరుగారుస్తూ దళితులపై గిరిజనులపై మైనార్టీలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్న వాటిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ దాడులకు నిరసనగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు మండుటెండల్లో పూలే దీక్ష చేస్తున్నారని ఆయనకు మద్దతుగా చిత్తూరు జిల్లాలో కూడా మండుటెండల్లో దీక్ష చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సురేంద్రన్, పి చైతన్య నాయకులు దాము లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించకపోతే ఉద్యమం తప్పదు

–ఆం.ప్ర. గ్రీన్ అంబాసిడర్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ శ్రీరాములు హెచ్చరిక

చిత్తూరు, ఏప్రిల్ 11, మనం న్యూస్ : జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్, స్వచ్ఛభారత్, హరితరాయబార్ల పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. ప్రత్యేకంగా చాలా నెలలుగా జీతాలు సక్రంగా చెల్లించా లేని ఎస్సార్ పురం మండలంలోని కార్మికులకు జీతాలు చెల్లించాలని, చిత్తూరు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ అధికారి షణ్ముఖ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆశీ.ప్ర.గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. శ్రీరాములు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో స్వచ్ఛభారత్ పేరుతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అనారోగ్యం పాలు కాకుండా ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుతూ పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు చాలా మండలాల్లో జీతాలు సక్రమంగా చెల్లించకపోవడంతో ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా చాలా నెలలుగా నెలలుగా య అర్ పురం మండలంలో పనిచేస్తున్న గ్రేట్ అంబాసిడర్ కార్మికులకు పారిశుద్ధ కార్మికులకు జీతాలు రాకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా ఆయా మండల అభివృద్ధి అధికారి జోక్యం చేసుకొని ఆయా గ్రామ సర్పంచ్ చర్చించి జీతాల సక్రమంగా చెల్లించి ప్రజా ఆరోగ్యశీ కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాలకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు, దాసరి చంద్ర, పి. రఘు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పార్లమెంటు సభ్యులకు జన్మదిన వేడుకలు

బంగారుపాలెం, ఏప్రిల్ 11, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని తెలుగుదేశం పార్టీ 170 గొల్లపల్లి సర్పంచ్ జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులు కోకో ప్రకాష్ నాయుడుకు 57వ జన్మదిన వేడుకలను 170 గొల్లపల్లి వినాయక స్వామి ఆలయంలో అమ్మవారి ఆలయంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్ పి జయప్రకాష్ . ఎమ్మెల్సీ దొరబాబు. రాజసింహులు. మాజీ జడ్పిటిసి ఎల్ బి సుభాష్ నాయుడు. పూతులపట్టునియోజకవర్గం ఐదు మండలాల సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి 170 గొల్లపల్లి ఓ మైదానంలో కోకో ప్రకాష్ నాయుడు జన్మదిన వేడుకలను ఘనముగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు 170 గొల్లపల్లి సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కోకో ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ నా పైన అభిమానంతో నా జన్మదిన వేడుకలకు ఐదు మండలాల నుంచి కాక చిత్తూరు. పెనుమూరు. జీడి నెల్లూరు తదితర గ్రామాల నుండి తెల్ల వచ్చి నాకు అభినందనం తెలిపిన ప్రతి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నా తోటి పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. అలాగే మాజీ ఎంపీపీ సుచిత్ర ప్రకాష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కోకో ప్రకాష్ నాయుడుకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి ఆలయాల్లో పూజలు చేసి బాణ సంచులు పేల్చారు. అనంతరం ఓ మైదానంలో కోకో ప్రకాష్ నాయుడుకు పూలమాలవేసి కండువాలు కప్పి కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం దిశగా బీసీలు అడుగులు వేయాలి

- బడి సుధా యాదవ్

చంద్రగిరి, ఏప్రిల్ 11, మనం న్యూస్ : రాజ్యాధికారం దిశగా బీసీలు అడుగులు వేయాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, పులి పట్ల సర్పంచ్ బడి సుధా యాదవ్ అన్నారు.చంద్రగిరిలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పురస్కరించుకుని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలో బిసి ల ఆరాధ్య దైవం జ్యోతిరావు పూలే విగ్రహం లేకపోవడం శోచనీయం అన్నారు. మరో యాడాదిలో టవర్ క్లాక్ కూడలిలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.సామాజిక చైతన్య కారకుడైన పూలే జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు, ప్రజలకు వెయ్యి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసారు.

టైలరింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

చంద్రగిరి,ఏప్రిల్ 11, మనం న్యూస్: యూనియన్ బ్యాంక్ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా అందించే టైలరింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండని ఆ సంస్థ డైరెక్టర్ సురేష్ బాబు మంగళవారం కోరారు.దరఖాస్తుదారులు చిత్తూరు తిరుపతి జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలుగా ఉండాలని చెప్పారు. అర్హులు ఆధార్, రేషన్ కార్డుల జిరాక్సును నాలుగు పాస్పోర్ట్ సైజు ఫోటోలను పంపాలన్నారు. ముందు వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇవ్వబడును అని తెలిపారు. శిక్షణ 17వ తేదీ నుంచి ప్రారంభమవు తుందని వివరించారు. అవసరమైన వారు చంద్రగిరి కొత్తపేట ద్వారకా నగర్ లోని యూనియన్ బ్యాంక్ ఫైన్ భూపతి సెక్షన్ సంస్థలు సంప్రదించాలని చెప్పారు వివరాలకు 9494951289 ని గాని,7969680587 సెల్ నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అని చెప్పారు.

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం

బుచ్చినాయుడు కండ్రిగ , ఏప్రిల్ 11, మనం న్యూస్: తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఉదయంప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్ కార్యక్రమంలో జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని మాధవి లతా, డాక్టర్ దివాకర్ అధ్యక్షతన సేవ్ ది చిల్డ్రన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో 128 మంది గర్భవతులకు రక్త పరీక్షలు, మధుమేహం, రక్తపోటు లాంటి పరీక్షలు నిర్వహించారు. గర్భవతులందరూ12 వారాల్లోపు గర్భవతిగా నమోదు చేసుకుంటే వెయ్యి రూపాయలు, 8 నెల వరకు పరీక్షలు చేయించుకుంటే 2000 రూపాయలు, ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవిస్తే జనని యోజన పథకం ద్వారా 4000 రూపాయలు, పుట్టిన బిడ్డకు మూడు సూదులు వేయించుకుంటే 2000 రూపాయలు, మొదటి బిడ్డను ప్రసవించిన గర్భవతులకు పై విషయాలు వర్తింప చేస్తాయని .ఈ సందర్భంగా తెలియజేశారు ప్రతి గర్భవతి రెండు టీడీ ఇంజక్షన్లు వేసుకోవాలన్నారు. నాలుగు నెలల తర్వాత ప్రతి గర్భవతి నుల్లుపురుగుల నిర్మూలనకు ఆల్బెండజల్ మందును వేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి గర్భవతి ప్రసవం సమయంలో 108 వాహనం ఉపయోగించుకోవాలని తెలిపారు. గర్భవతి ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాకపోతే కలిగి అనర్థాలను వీడియో రూపంలో గర్భవతులకు చూపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి గర్భవతులకు పెరుగన్నం, అరటిపండు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుబ్రహ్మణ్యం, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభివృద్ధే మన అజెండా

- ఎమ్మెల్యే భూమన

- తిరుపతిలో అభివృద్ధి పనులకు ఆమోదం

- మేయర్ శిరిషా, కమిషనర్ హరిత

తిరుపతి, ఏప్రిల్ 11, మనం న్యూస్: తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ప్రధానంగా ప్రజలకు అవసరమైన రోడ్లు, కాలువలు, మంచినీటి సమస్యలను పరిష్కరించే అంశాలపై చర్చించి పనులు చేపట్టేందు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ప్రకటించారు. తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ సాదారణ సమావేశం మంగళవారం ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హల్లో మేయర్ శిరిష అధ్యక్షతన, కౌన్సిల్ ప్రత్యేక ఆహ్వానితులు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి హాజరుకాగా, కమిషనర్ హరిత తీర్మానాలను ప్రవేశపెట్టగా, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి కౌన్సిల్ ప్రత్యేక ఆహ్వానితులు, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో చేపట్టిన 13 మాస్టర్ ప్లాన్ రోడ్లు వలన తిరుపతి అభివృద్ధి ఉహించని రీతిలో జరిగి తిరుపతికి ప్రతిష్టను పెంచడం జరుగుతుందన్నారు. తిరుమల వేంకటేశ్వరస్వామికి స్వయాన చెల్లెలైన తిరుపతి గంగమ్మ జాతరను పెద్ద ఎత్తున జరుపుకుందామని ఆయన పిలుపునివ్వడం జరిగింది. తిరుపతి నగరంలో రూపుదిద్దుకుంటున్న రహదారులకు, స్థలాలకు మహనీయులైన వారి పేర్లను పెట్టడం చాలా శుభపరిణామమని ఎమ్మెల్యే భూమన తెలిపారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతి నగరంలో డివిజన్లలో అత్యవసరమైన పనులను చేపట్టుటకు కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఆమోదించడం జరిగిందన్నారు. నగరంలో ప్రతి ఒక్క డివిజన్లలోని ప్రధాన సమస్యలను కార్పొరేటర్లు తెలియజేయగా, వాటిని పరిశిలించి ఆమోదించడం జరిగిందన్నారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తమ కౌన్సిల్లోని సభ్యుల సహకారంతో ప్రజాభివృద్ధి పనులను చేపడుతున్నామని, మాస్టర్ ప్లాన్ రోడ్ల వలన అనేక ప్రయోజనాలు వున్నాయని, మరిన్ని మాస్టర్ ప్లాన్ రోడ్లను తీసుకురావడం జరుగుతుందన్నారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యే భూమన వెంటే తామంతా వుంటూ అభివృద్ధి వైపు పయనిస్తామన్నారు. తిరుపతి మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చే అంశాన్ని తదుపరి కౌన్సిల్ సమావేశానికి తీసుకొచ్చి వారికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్లకు ముద్రనారాయణ విజ్ఞప్తి చేసారు. స్టాండింగ్ కమిటి సభ్యులు ఎస్.కె.బాబు మాట్లాడుతూ పాత వెంకటేశ్వర థీయేటర్ వద్దనున్న రైల్వే లైన్ పై పుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ రోడ్ల వలన ప్రజల్లో వస్తున్న ఆధరణ చూసి ప్రతిపక్షాలు పసలేని ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. కార్పొరేటర్లు లేవనెత్తిన పనుల వివరాల గురించి సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్ వివరించగా, కౌన్సిల్ తీర్మానాలను సెక్రటరీ రాధిక తెలియజేసారు. ఈ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. కౌన్సిల్ ఆమోదించిన ముఖ్య నిర్ణయాలను మేయర్, కమిషనర్లు తెలియజేసారు. తిరుపతిలో విలీనమైన శెట్టిపల్లి ప్రాంతంలో 2 కోట్లతో సిమెంట్ రోడ్లు, కాలువలు, నీటి సదుపాయం కోసం కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మునిరెడ్డి ఆర్చ్ నుండి ముత్యాలరెడ్డి పల్లి సర్కిల్ వరకు 80 అడుగుల రోడ్డు నిర్మాణానికి 1 కోటి 86 లక్షలతోనూ, అదేవిధంగా మునిరెడ్డి ఆర్చ్ నుండి మహిళా యూనివర్సిటీ వరకు 80 అడుగుల రోడ్డును అభివృద్ధి పరిచేందుకు 1 కోటి 72 లక్షలతో రోడ్లు నిర్మించేందుకు ఆమోదం. తెలుగుగంగా మంచి నీటిని సరఫరా చేయు పంప్ హౌస్ లనందు వున్న మోటర్ పంపులు, సాఫ్ట్ స్టార్టర్స్, కేబుల్ వైర్లు, అదేవిధంగా మంగళం పంప్ హౌస్, ఎం.డి.పుత్తూరు పంప్ హౌస్ నందు వున్న పంపులు పాడైనందున కొత్తవి ఏర్పాటుకు 1 కోటి 90 లక్షలతో కొత్తవి ఏర్పాటుకు ఆమోదం. రేణిగుంట మెయిన్ రోడ్ పెంతుకొస్తు చర్చి నుండి చేయినేజ్ 900 మీటర్స్ వరకు సిసి రోడ్డు నిర్మాణానికి 1 కోటి 82 లక్షలకు ఆమోదం. పూలవాణిగుంట మెయిన్ రోడ్ చేయినేజ్ 900 మీటర్స్ నుండి మిగిలిపోయి వున్న వరకు సిసి రోడ్డు నిర్మించుటకు 1 కోటి 64 లక్షలకు ఆమోదం. 6వ వార్డులో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణాలకు 1 కోటి 60 లక్షలు, ఎయిర్ బైపాస్ రోడ్ డాక్టర్ అగర్వాల్ ఐ క్లినిక్ నుండి లక్ష్మిపురం సర్కిల్ మధ్యన డ్యామేజ్ అయిన యుజిడి పైప్ లైన్ మార్చుటకు 1 కోటి 52 లక్షలు, కొర్లగుంట జంక్షన్ నుండి కొత్తపల్లి జంక్షన్ వరకు 40 అడుగుల రోడ్డు విస్తరిస్తూ సిమెంట్ రోడ్డు కొరకు 1 కోటి 35 లక్షలకు ఆమోదం. 3వ వార్డులో సిసి రోడ్లు, కాలువలు నిర్మించుటకు 1 కోటి 30 లక్షలు, 14వ వార్డులో డ్యామేజ్ అయిన కాలువలు, యూజిడి పైప్ లైన్ల స్థానాల్లో కొత్తవి నిర్మించుటకు 1 కోటి 20 లక్షలు, 19వ వార్డులో పోలీస్ గ్రౌండ్ దగ్గర్లో నూతనంగా నిర్మించిన తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయ భవనమున వరకు బిటి రోడ్డు ఏర్పాటుకు ఒక కోటి రూపాయాల కేటాయింపుకు ఆమోదం. 4వ వార్డు సత్యనారాయణ పురం జెడ్.పి.హైస్కూల్ నుండి జీవకోన శివాలయం వరకు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్, డివైడర్ ఏర్పాటు కోసం 98 లక్షలకు ఆమోదం. తూకివాకం వద్ద గల సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నందు పనిచేయుచున్న రెండు మోటర్లు పాతవైనందున కొత్తవి కొనుగోలుకు 96 లక్షలకు ఆమోదం. 19వ వార్డులో సిసి రోడ్లు, కాలువల నిర్మాణాలకు 90 లక్షలు, నగరపాలక సంస్థ అధికారులకు అవసరమైన 20 వాహనములకు సంవత్సరానికి అయ్యే ఖర్చు 89 లక్షలకు ఆమోదం. 43వ వార్డులో యు.డి.ఎస్ లైన్లు మార్చుటకు, నూతన సిసి రోడ్ల నిర్మాణానికి 77 లక్షలు, 50వ వార్డు ఉపాధ్యాయనగర్ మెయిన్ రోడ్డు నిర్మాణానికి 75 లక్షలకు ఆమోదం. 1వార్డు రవీంద్రనగర్లో సిసి రోడ్ నిర్మాణానికి 75 లక్షలకు ఆమోదం. 33వ వార్డులో కాలువలు, రోడ్లు నిర్మించుటకు 70 లక్షలు, 7,9 వార్డుల్లో రోడ్డు వేయుటకు 66 లక్షలు, 42వ వార్డులో సిసి రోడ్లకు 62 లక్షలు, 26వ వార్డులో పాడైన రోడ్ల స్థానంలో తారు రోడ్ నిర్మించుటకు 60 లక్షలు, 18వ వార్డులో పాడైన కాలువలు నిర్మించేందుకు 60 లక్షలు, 50వ వార్డులో కొత్తగా ఆర్సి మురుగు కాలువలు నిర్మించుటకు 57 లక్షలు, 20వ వార్డులో డ్యామేజి రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు నిర్మించుటకు 55 లక్షలు, 27వ డివిజన్లో 54 లక్షలతో సిమెంట్ రోడ్లు, 46వ వార్డులో డ్యామేజ్ అయిన రోడ్ల నిర్మాణానికి 50 లక్షలు, 39వ వార్డులో పాత కోనేరు పునరుద్ధీకరణకు 50 లక్షలు, 13వ వార్డులో డ్యామేజ్ రోడ్లపై కొత్త రోడ్లు నిర్మించుటకు 50 లక్షలు, 1వ వార్డులో తొలగించిన ఎం.పి.పి స్కూల్ నూతన భవన నిర్మాణానికి 48 లక్షలు, 22వ వార్డులో సిసి రోడ్ల నిర్మాణానికి 45 లక్షలు, 28వ వార్డులో డ్యామేజ్ రోడ్లను నూతనంగా నిర్మించుటకు 45 లక్షలు, 21వ వార్డులో సిమెంట్ రోడ్లు నిర్మించుటకు 45 లక్షలు, 30వ వార్డులో డ్యామేజ్ అయిన కాలువలు నిర్మించుటకు 40 లక్షలు, 45వ వార్డులో సిసి రోడ్లకు 40 లక్షలు, 47వ వార్డులో సిసి రోడ్ల నిర్మాణానికి 40 లక్షలు, 4వ వార్డులో రోడ్ల నిర్మాణాలకు 40 లక్షలు, 29వ వార్డులో అంగన్వాడి భవన నిర్మాణం, కాలువలు నిర్మాణానికి 40 లక్షలు, అదేవిధంగా మరికొన్ని వార్డుల్లో పనులకు కౌన్సిల్ ఆమోదం తెలపడం జరిగింది.తిరుపతి గంగమ్మ జాతర నిర్వహణకు మునిసిపల్ కార్పొరేషన్ నుండి 25 లక్షలు కేటాయిస్తూ ఆమోదం. నగరంలో వీధి కుక్కలను పట్టి వాటికి శస్త్రచికిత్స చేయించి, యాంటీ ర్యాబీస్ వ్యాక్సిన్ వేయించుటకు ఒక్కొక్క కుక్కకు 1200 రూపాయాలు చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సరం పాటు పని చేయించుటకు అనిమల్ కేర్ ల్యాండ్ వారికి అనుమతిస్తూ కౌన్సిల్ ఆమోదం తెలపడం జరిగిందని మేయర్ శిరిష, కమిషనర్ హరిత తెలిపారు.

ఫూలే ఒక విప్లవ సందేశం

మదనపల్లె, ఏప్రిల్ 11, మనం న్యూస్ క్రైమ్: సంఘసంస్కర్త మహాత్మా జ్యోతీరావు పూలే జీవితం గొప్ప విప్లవ సందేశమని, అయన జీవితాన్ని అధ్యయనం చేసి, ఆచరిస్తే భారతదేశం సర్వతోముఖాభివృద్ధిని సాధించగలదని, వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. మహాత్మా పూలే 196వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక బాస్ కార్యాలయం నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు పూలే చిత్రపటాన్ని పూలమాలతో సత్కరించి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శివప్రసాద్ మాట్లాడుతూ రెండువేల సంవత్సరాలపాటు భారతదేశాన్ని అంధకారంలో ఉంచిన అహేతుక ఆచారాలు, ఆంధవిశ్వాసలపై ఆజన్మాంతం అలుపెరుగనిపోరాటం చేసిన గొప్ప సంఘసం స్కర్త మహాత్మా పూలే అంటూ అయన సేవలను కొనియాడారు. ప్రాచీన కాలంలో బుద్ధుడు, మధ్య యుగంలో కబీర్, ఆధునిక యుగంలో మహాత్మా పూలే తనకు గురువులని ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా శివప్రసాద్ గుర్తు చేశారు. బుద్ధ, కబీర్, పూలే ఆలోచనా విధానాల మేళవింపుతోనే అంబేడ్కర్ మహాశయుడు భారతరాజ్యాంగాన్ని రూపొందించి, భారతజాతి ఐక్యతకు, అభివృద్ధికి బాటలు వేశారని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్న బీజేపీని 2024 ఎన్నికల్లో గద్దెదించి, బుద్ధ, కబీర్, పూలే, అంబేడ్కర్ వంటి సంఘ సంస్కర్తలకు నివాళిగా అందించాలని శివప్రసాద్ ఈసందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. వీసీకే, మరియు బాస్ నాయ కులు పెద్దపాలెం రవిశంకర్, యర్రావారిపల్లి గంగాధర్, బురుజు జనార్దన్, బురుజు రెడ్డిప్రసాద్, హైదర్,బి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీ ప్యాట్‌లను భద్రపరచు గోడౌన్లు పటిష్టంగా ఉండే ఏర్పాటు చేయాలి

తిరుపతి జిల్లా, ఏప్రిల్11: రానున్న 2024 సంవత్సరంలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలు 2024 సందర్భంగా కొత్తగా మ్యానుఫ్యాక్చర్ చేయబడిన బెల్ ఎం3 ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు మరియు వివి ప్యాట్ లను భద్రపరచడం కొరకు కొత్త జిల్లాల్లో గోడౌన్లను గుర్తించి వాటి ప్రతిపాదనలను వెంటనే పంపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ముఖేష్ కుమార్ మీనా 13 కొత్త జిల్లాల కలెక్టర్లతో విజయవాడ నుండి వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి హాజరయ్యారు.మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్షిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నుండి జిల్లాలకు కేటాయించే ఈవీఎంలు, వివి ప్యాట్ లను భద్రపరచుటకు సరియైన గోడౌన్లను గుర్తించి ప్రతిపాదనలను రేపు ఏప్రిల్12 న అందేలా పంపాలని తెలిపారు. గోడౌన్లు పటిష్టంగా ఉండేలా, వర్షం కు నీరు కారేలా ఉండరాదని , భద్రతా లోపాలు లేకుండా ఉండాలని సూచించారు. నిబంధనల మేరకు భద్రత ప్రమాణాలు ఉండాలని తెలిపారు. జూన్ నెలలో ఈవీఎం ల ఎఫ్ఎల్సి- (ఫస్ట్ లెవెల్ చెకింగ్) ప్రాథమిక స్థాయి తనిఖీ చేయాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఈవిఎం లు వివిప్యాట్ లను భద్రపరచుటకు కలెక్టరేట్ నుండి పది కిలోమీటర్ల లోపు రేణిగుంట మండలం కొత్తపాలెం గ్రామ పరిధిలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి గోడౌన్ ను స్వయంగా పరిశీలించానని అందులో సుమారు 16,848 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్నదని, ఎన్నికల సంఘం నిబంధనల భద్రత ప్రమాణాల మేరకు వాకిళ్లు, అగ్నిమాపక సాధనాలు, కరెంటు, సీసీటీవీ ల ఏర్పాటు తదితర భద్రత మరియు ఇతర ఏర్పాట్లు ఉండేలా చర్యలు చేపడతామని తదనుగుణంగా ప్రతిపాదనలు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వారి కార్యాలయానికి పంపామని, సమయానుసారంగా వచ్చే ఆదేశాలు అమలు చేస్తామని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

గంగమ్మగుడి మాస్టర్ ప్లాన్ రోడ్డును వేగవంతం చేయండి

- ఎమ్మెల్యే భూమన

- మేయర్ శిరీష, కమిషనర్ హరితతో కలిసి పరిశీలిన

తిరుపతి కార్పొరేషన్, ఏప్రిల్ 11, మనం న్యూస్: తిరుపతి తాత తాతయ్యగుంట మాస్టర్ ప్లాన్ రోడ్డు యొక్క పనులను మంగళవారం సాయంత్రం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన అధికారులతో మాట్లాడుతూ మే మొదటి వారంలో తాతయ్యగుంట గంగమ్మ ఆలయ జీర్ణోద్ధరణ పనులు పూర్తి చేసుకొని వైభవంగా గంగ జాతర ఉత్సవాలు జరుగుతాయని, ఈ జాతరకు అనేక ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారనే విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆలోపు గంగమ్మగుడి మాస్టర్ ప్లాన్ రోడ్డు పూర్తి కావాలన్నారు. గాంధీ విగ్రహం నుండి గ్రూపు థీయేటర్ రోడ్డు చివరి వరకు 60 అడుగులతోనూ, అక్కడి నుండి గంగమ్మగుడి వైపుగా తుడా సర్కిల్ వరకు 40 అడుగుల రోడ్డుగా వెడల్పు చేసే పనులను వేగవంతం చేయాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కుంచించుకు పోయిన రహదారిని విశాలం చేయడం వలన నగర ప్రజలకు, గంగమ్మ జాతర ఉత్సవాల నిర్వహణకు అనుకూలంగా వుంటుందన్నారు. అనంతరం గంగమ్మ ఆలయంలో జరుగుతున్న పనులను పరిశీలిస్తూ తగు సూచనలు ఎమ్మెల్యే భూమన జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, ఎంఈ చంద్రశేఖర్, డిఈ దేవిక, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు బాలసుబ్రహ్మణ్యం, షణ్ముగం, కార్పొరేటర్లు దొడ్డారెడ్డి ప్రవళ్ళికా రెడ్డి, కోటేశ్వరమ్మ, దూది కుమారి, అనీష్, మోహనకృష్ణ యాదవ్, హనుమంత నాయక్, బోకం అనీల్, వైసిపి నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి,ఉదయ్ వంశీ పాల్గొన్నారు.

సిగ్గుంటే ఈ ప్రభుత్వం ఉరేసుకుని చావాలి

- కరోన మృతుల నిధులు స్వాహా చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే
- జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి

మదనపల్లి, ఏప్రిల్ 11, మనం న్యూస్ ప్రతినిధి : కరోనా మృతులకు చెల్లించాల్సి రూ.50 వేల నిధులను స్వాహా చేసిన వైసిపి ప్రభుత్వం సుప్రీం కోర్టు చేత చీవాట్లు తినడం సిగ్గుచేటని దీనికంటే ఉరి వేసుకుని చావడమే నయమని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి విమర్శించారు. మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలోహ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోణ సమయంలో మృతి చెందిన వారి కుటుంబాలకు నేషనల్ డిజార్డర్స్ మేనేజ్మెంట్ కింద ప్రతి కుటుంబానికి రూ. 50 వేలు చెల్లించాల్సి వున్న ఆ నగదు నేటికి చెల్లించలేదని ఆరోపించారు. ప్రభుత్వం నిధుల మళ్ళించడంపై పలువురు సుప్రీం కోర్టును ఆశ్రయించడం, సుప్రీం కోర్టు ఘాటుగా వ్యాఖ్యలు చేసిందన్నారు. ప్రభుత్వమే కరోన మృతులు 7 వేలుగా ప్రకటించడం జరిగిందన్నారు. వీరందరి కుటుంబాలకు రూ.50 వేల నిధులను చెల్లించలేదన్నారు. ప్రజలకు ఒకచేత్తో ఇస్తూ మరో చేత్తో లాక్కోవడం ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ప్రభుత్వం పధకాల తీరుపై విమర్శలు గుప్పించారు. ఇంటింటికి స్టక్కర్లు అంటించే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు. ప్రభుత్వం నుండి జీతాలు తీసుకునే వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు జగనన్న స్టిక్కర్లు అందించడం తగదని అన్నారు. నువ్వే మా నమ్మకం, మా భవిష్యత్ అంటూ వెళ్ళడంపై తనదైన శైలిలో చలోక్తులు విసిరారు. ఎందుకు నిన్ను నమ్మాలో చెప్పు జగన్మోహన్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. నువ్వే మా భవిష్యత్, జగనన్న మా నమ్మకం అంటూ తిరిగే అర్హత వైసిపి నాయకులకు లేదని, రాష్ట్ర అభివృద్ధి

విస్మరించిన జగన్ మాకు వద్దని జనం గగ్గోలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, ఐటీ విభాగం నాయకులు జగదీష్, మదనపల్లి రూరల్ ప్రెసిడెంట్ గ్రానైట్ బాబు, రామసముద్రం వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, జనార్ధన్, గణేష్, కుమార్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో పాదరక్షలు భద్రపరుచు కౌంటర్లను ప్రారంభించిన టీటీడీ ఈవో

తిరుమల, ఏప్రిల్ 11, మనం న్యూస్: తిరుమలలో భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాదం కాంప్లెక్స్, ప్రధాన కళ్యాణ కట్ట కాంప్లెక్స్లలో పాదరక్షలు భద్రపరచు కౌంటర్లను మంగళవారం సాయంత్రం టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ, తిరుమలకు విచ్చేసే భక్తుల పాదరక్షల భద్రపరచడానికి టిటిడి పలు ప్రాంతాల్లో కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భక్తుల పాదరక్షలను భద్రపరచడానికి, టీటీడీ పది ప్రాంతాల్లో కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈరోజు రెండు కౌంటర్లు ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కౌంటర్లలో భక్తులు నంబర్ ఉన్న బ్యాగ్లను తీసుకొని పాద రక్షలను ఉంచి, దారంతో కట్టి, అదే నంబర్ ఉన్న రాక్లో తిరిగి ఉంచాలన్నారు. భక్తుడికి ర్యాక్ – బ్యాగ్తో సమానమైన నంబర్తో టోకెన్ జారీ చేయ బడుతుందన్నారు. భక్తులు తిరిగి వచ్చిన తర్వాత టోకెన్ ఇచ్చి వారి పాదరక్షలను తిరిగి పొందుతారని తెలిపారు. శ్రీవారి సేవకుల ద్వారా టోకెన్లు జారీ చేయనునట్లు చెప్పారు.కాగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రం వద్ద 1187 ర్యాక్లు, ప్రధాన కల్యాణ కట్ట వద్ద 4 వేల ర్యాక్లను

భక్తుల కోసం అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. త్వరలో పిఎసి – 1,2,3, నారాయణగిరి క్యూ లైన్లు, రాంభాగీచా, సుపదం, ఏటీసీ సర్కిల్, వీక్యూసీలో పాదరక్షల భద్రపరుచు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు వివరించారు.ఈ

కార్యక్రమంలో సిఈ నాగేశ్వరరావు, ఎస్ఈ2 జగదీశ్వర్రెడ్డి, కల్యాణకట్ట మరియు అన్నప్రసాదం డిప్యూటీ ఈవో సెల్వం, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, వీజీఓ బాలిరెడ్డి, క్యాటరింగ్ స్పెషల్ ఆఫీసర్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్

- రూ.60వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పూదరి శ్రీనివాస్

పెద్దపల్లి, ఏప్రిల్ 11 (మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన పూదరి శ్రీనివాస్ పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్కు చెందిన 1109/1 సర్వేనంబర్లోగల 1724 స్వేర్ యాడ్స్ భూమిని ఆరుగురికి పార్టిషన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం కోసం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ రూ.60వేలు లంచం తీసుకుంటూ మంగళవారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం రాఘవాపూర్ గ్రామానికి చెందిన 1109/1 సర్వేనంబర్లోని 1724 చదరపు గజాల భూమిని ఆరుగురికి పార్టిషన్ రిజిస్ట్రేషన్ చేయించుటకు సబ్ రిజిస్ట్రార్ దేవనగిరి నిర్మిలను కలువగా, సదరు భూమి కోర్టులో ఉందని దాట వేశారు. దీంతో కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల కాపీలను అందజేసినప్పటికి బాధితుడు పూదరి శ్రీనివాస్ వద్ద రూ. 60వేలు నగదు డిమాండ్ చేయడంతో, దీంతో డ్యాకుమెంట్ రైటర్ అనుదీప్‌ను పూదరి శ్రీనివాస్ కలిసి ఈవిషయాన్ని వివరించి, తన భూమి రిజిస్ట్రేషన్ చేయించాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. వెంటనే గత పదిరోజుల క్రిందట సదరు అధికారి భూమిని రిజిస్ట్రేషన్ చేశార. కానీ రిజిస్ట్రేషన్ నెంబర్ వేయకుండా నిలిపివేశారు. భూమి యజమాని పూదరి శ్రీనివాస్ కుమారులైన ఇద్దరిని మినహాయించి నలుగురికి రిజిస్ట్రేషన్ చేయడానికి గాను రూ.60వేలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు శ్రీనివాస్ ఏసీబీ అధికారులను కలిసి తమ సమస్యను తెలిపాడు. వెంటనే ఏసీబీ డీఎస్పీ భద్రయ్య ఆధ్వర్యంలో నలుగురు సీఐలు, ఏసీబీ సిబ్బంది వారిని ఆదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. వారి నుండి లభించిన నగుదును స్వాదీనంచేసుకొని కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నామని ఏసీబీ డీఎస్పీ భద్రయ్య తెలిపారు. ఈదాడులలో ఏసీబీ సీఐలు రవీందర్, తిరుపతి, జాన్‌రెడ్డి, సునిల్,ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారి రథోత్సవం

- ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు కుటుంబ సభ్యులచే విశేష పూజలు

శాంతిపురం, ఏప్రిల్ 11, మనం న్యూస్: శాంతిపురం మండల పరిధిలోని కెనమాకులపల్లిలో వెలిసిన శ్రీ లక్ష్మి నారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవములలో భాగంగా మంగళవారం వైభవంగా శ్రీ లక్ష్మి నారా యణస్వామిని రథంపై ఊరేగింప చేశారు.విశేష అలంకారాలతో కెనమాకులపల్లి గ్రామ పురవీధుల్లో భక్తులకు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దర్శనమిచ్చారు.ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగిన రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యుల వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాగా ఈ రథోత్సవ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ కుప్పం

నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు, జిల్లా వైసీపీ అధ్యక్షులు కె ఆర్ జె భరత్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ ను ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యుల వారి బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ అర్చకులు నారాయణాచార్యులు, రామా చార్యులు, జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బుల్లెట్ దండపాణి, కెనమాకులపల్లి సర్పంచ్ ఏవి జయరాం, పంచాయతీ కార్యదర్శులు, అశ్వత్ నారాయణ, హరీష్, ఎంపిటిసి రాజప్ప, కెనమాకులపల్లి పంచాయతీ గ్రామస్తులు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. కాగా ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా రాళ్ళబుదుగురు ఎస్సై డి మునిస్వామి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

రంగంలోకి ఈడీ..

- పేపర్ లీకేజీపై నాంపల్లి కోర్టులో పిటిషన్
- మరో ఇద్దరికి నోటీసులు
- సీల్డ్ కవర్‌లో దర్యాప్తు వివరాలు హైకోర్టుకు అందించిన సిట్

హైదరాబాద్, ఏప్రిల్ 11 (మనం న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్పీఎస్సీ) పేపర్ లీకేజీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. నిందితులు ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి వాంగ్మూలాలను తీసుకోవాలని నిర్ణయించింది. ఈమేరకు వీరిద్దరి వాంగ్మూలాల నమోదుకు అనుమతి కోరుతూ నాంపల్లి కోర్టులో పిటిషన్ వేసింది. ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో భారీగా నగదు చేతులు మారినట్లు ఈడీ అనుమానిస్తోంది. మనీలాండరింగ్ జరిగినట్లు అంచనా వేస్తోంది. సిట్ అధికారులు సాక్షిగా పేర్కొన్న కాన్ఫిడెన్షియల్ సెక్షన్ ఆఫీసర్ శంకరలక్ష్మిపై ఈడీ ప్రధానంగా దృష్టి పెట్టింది. ఆమెతో పాటు టీఎస్పీఎస్సీకి చెందిన సత్యనారాయణకు ఈడీ నోటీసులు జారీ చేసింది. బుధ, గురువారాల్లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. మరోవైపు ప్రవీణ్, రాజశేఖర్‌లను కస్టడీకి తీసుకొని ఈడీ విచారించనుంది.

ఈ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇవాళ హైకోర్టుకు నివేదిక సమర్పించనుంది. నెల రోజుల పాటు దర్యాప్తు కొనసాగించిన సిట్ అధికారులు.. మొత్తం 17 మందిని అరెస్ట్ చేశారు. వారిలో 15 మందిని కస్టడీకి తీసుకుని పలు వివరాలు రాబట్టారు. దాదాపు 150 మందిని విచారించిన అధికారులు.. టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి అనితా రామచంద్రన్, సభ్యుడు లింగారెడ్డి సహా పలువురి వాంగ్మూలాలను నమోదు చేశారు. దర్యాప్తు నివేదికలో నిందితుల పెన్డ్రైవ్, మొబైల్స్‌లో ప్రశ్నపత్రాలు ఉన్నట్లు గుర్తించిన సెంట్రల్ ఫారెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీ నివేదికనూ జతపరిచారు.

సీల్డ్ కవర్లో దర్యాప్తు వివరాలు..

లీకేజీపై ఇవాళ హైకోర్టులో విచారణ జరిగింది. ఎన్ఎస్‌యూఐ నేత బల్మూరి వెంకట్ దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్.. దర్యాప్తు నివేదికను సీల్ కవర్లో కోర్టుకు అందజేసింది. ఈ సందర్భంగా అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ.. ''ఈ కేసుకు సంబంధించి 18 మంది నిందితుల్లో 17 మందిని సిట్ అరెస్టు చేసింది. న్యూజిలాండ్లో ఉన్న మరో నిందితుడి అరెస్టుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేసు దర్యాప్తు పారదర్శకంగా జరుగుతోంది'' అని ఏజీ కోర్టుకు తెలిపారు. పిటిషనర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వివేక్ ధంకా వాదనలు వినిపించారు. ''ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేస్తున్న స్పి నమ్మకం లేదు. ఏ జిల్లాలో ఎవరికి ఎన్ని మార్కులు వచ్చాయో మంత్రి ఎలా చెబుతారు? సిట్ దర్యాప్తు చిన్న ఉద్యోగులకే పరిమితం అవుతోంది. విదేశీ లావాదేవీలు ఉన్నట్లు ఈడీ చెబుతున్నందున సిట్ దర్యాప్తు సరిపోదు. అందువల్ల కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలి'' అని కోర్టును కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం.. పరీక్షల నిర్వహణతో సంబంధం ఉన్న వారిని పరీక్షలకు అనుమతించారా? అని ఏజీని ప్రశ్నించింది. పరీక్షల నిర్వహణ ఔట్సోర్సింగ్ బాధ్యతలు ఏ సంస్థకు అప్పగించారో తెలపాలని పేర్కొంది. ఈ మేరకు కేసు తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.

బండి సంజయ్‌తో నాకు గట్టు పంచాయితీ లేదు

- ఆరోపణల నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం
- వరంగల్ సీపీ రంగనాథ్

వరంగల్, ఏప్రిల్ 11 (మనం న్యూస్): పదోతరగతి హిందీ ప్రశ్నపత్రం వాట్సప్‌లో చక్కర్లు కొట్టిన ఘటన తెలంగాణలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్టై బెయిల్‌పై బయటికొచ్చిన తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఆ పార్టీ నేతలు వరంగల్ సీపీపై విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో మంగళవారం వరంగల్ సీపీ రంగనాథ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి బండి సంజయ్ ఆరోపణలు ఖండించారు. ఈ కేసులో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు. ''బండి సంజయ్ నాపై అనేక ఆరోపణలు చేశారు. ప్రమాణం చేయమంటున్నారు. మేం ప్రమాణం చేసిన తర్వాతే ఉద్యోగంలోకి వస్తాం. ప్రతి కేసులో ప్రమాణం చేయాలంటే.. ఇప్పటి వరకు 10వేల సార్లు ప్రమాణం చేయాలి. ఈ కేసులో కూడా ప్రమాణం చేయాలంటే చేస్తాం. పరీక్ష ప్రారంభమయ్యాక పేపర్ బయటికొస్తే లీకేజీ కాదు. హిందీ ప్రశ్నపత్రం మాల్ ప్రాక్టీస్ మాత్రమే.. లీకేజీ కాదు. దానికి ముందు జరిగినదంతా పరిగణనలోకి తీసుకున్నాం. హిందీ ప్రశ్నపత్రం కేసులో రాజకీయాలకు ఎక్కడా తావులేదు. పార్టీలకు అతీతంగా కేసు దర్యాప్తు చేస్తాం. దయ చేసి రాజకీయాలు అంటగట్టొద్దు. సమస్యలపై మా దగ్గరకు వచ్చేవారికి పార్టీలకు అతీతంగా న్యాయం చేస్తాం. బండి సంజయ్ ఫోన్ మా దగ్గర లేదు. నేను ఎలాంటి సెటిల్ మెంట్లు, దందాలు చేయను. దర్యాప్తు ఏజెన్సీలను బెదిరించే ప్రయత్నం మంచిది కాదు. బండి సంజయ్‌తో నాకు ఎలాంటి గట్టు పంచాయితీ లేదు. మా ఉద్యోగ ధర్మం మమ్మల్ని చేయనివ్వండి. సత్యంబాబు కేసులో నాపై ఆరోపణలు చేశారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి. సత్యంబాబుకు జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. టెక్నికల్ రీజన్స్‌తో అప్పీల్లో హైకోర్టు కొట్టివేసింది. ఆ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. సత్యంబాబు కేసు దర్యాప్తు అధికారి నేను కాదు. ఆ విషయం బండి సంజయ్ తెలుసుకోవాలి'' అని సీపీ సూచించారు.

రంజాన్ సందర్భంగా ముస్లిం మహిళలకు చీరల పంపిణీ

తొట్టంబేడు, ఏప్రిల్ 11, మనం న్యూస్: మండలంలోని రామచంద్రపురం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో తొట్టంబేడు ముస్లిం మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ షరీఫ్ స్థానిక ముస్లిం మహిళలకు, బీడీ కాలనీ ముస్లిం మహిళలకు చీరలు పంచడం జరిగింది నిరుపేదల ప్రతి సంవత్సరం ముస్లింలకు ప్రతి సంవత్సరం తమకు తోచిన విధంగా చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అవుతున్న జిల్లా కలెక్టర్‌ను కలిసిన పూతలపట్టు ఎమ్మెల్యే

బంగారుపాలెం, ఏప్రిల్ 11, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా నుండి నెల్లూరు జిల్లా కలెక్టర్గా బదిలీపై వెళ్తున్న హరినారాయణను పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు చిత్తూరు కలెక్టరేట్లో పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలసి వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కలెక్టర్ హరి నారాయణ గుర్తుగా వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నాయకులు.

మోటర్లకు మీటర్లు పెట్టలేదని కేంద్రం రూ.30వేల కోట్లను ఆపింది

ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్ 11 (మనం న్యూస్): తెలంగాణలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టలేదన్న కక్షతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన రూ. 30 వేల కోట్లను నిలిపివేసిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా పరిషత్‌లో జరిగిన జడ్పీ సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రలో మోటర్లకు మీటర్లు పెట్టడం వల్ల అక్కడి ప్రభుత్వానికి నిధులు మంజూరు చేసిందని తెలిపారు. మన తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇస్తుంటే మోదీకి నచ్చట్లేదని, అందుకే మనకు ఇచ్చే నిధులను విడుదల చేయకుండా ఇబ్బంది పెడుతున్నదని హరీశ్‌రావు అన్నారు. వెనుకబడిన జిల్లాలకు ఇవ్వవలసిన రూ.1350 కోట్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలకు రావాల్సిన రూ. 24 వేల కోట్లను నిలిపివేసిందని ధ్వజమెత్తారు. తెలంగాణకు రూ.1300 కోట్ల ఇవ్వాలని నీతి అయోగ్ చెప్పినా కేంద్రం ఇవ్వలేదని అన్నారు. రైతుల కోసం కల్లాలు నిర్మిస్తే కేంద్రం డబ్బులు వాపస్ కట్టించుకుందని విమర్శించారు. తెలంగాణలో వ్యవసాయానికి కరెంట్ సరిపోవడం లేదని, అదనంగా యూనిట్ కి 20 నుంచి 30 రూపాయలు ఇచ్చి నెలకు రూ.1500 కోట్లు అదనంగా చెల్లించి విద్యుత్ కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయడమే ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు.

తలవంచడం కాదు.. జనమే సర్కారు మెడలు వంచుతారు

- మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, ఏప్రిల్ 11 (మనం న్యూస్): తనకు కూడా భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని.. తప్పు చేసినప్పుడు స్వపక్షమైనా ప్రశ్నించే బాధ్యత ఉంటుందని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తాను అడిగిన ప్రశ్నలకు మంత్రి నిరంజన్ రెడ్డి ఇప్పటివరకు ఎలాంటి సమాధానం చెప్పలేదన్నారు. మూడేళ్ల నుంచి తనకు పార్టీ సభ్యత్వ పుస్తకాలు ఇవ్వలేదని.. పార్టీ బాధ్యతలే ఇవ్వకుండా సస్పెండ్ చేశామని ఎలా అంటారని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్‌లో జూపల్లి మీడియాతో మాట్లాడారు ''తెలంగాణ కోసం పోరాటం చేసిన నేతను నేను. తెలంగాణ వద్దన్న నేత వద్దకు వెళ్లి సభ్యత్వం తీసుకోవాలా? ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంపూర్ణంగా సహకరించాను. నా సహకారం వల్లే రెండు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం అయ్యాయి. కేసులతో నా అనుచరులను ఇబ్బంది పెట్టారు. మంత్రి కేటీఆర్ సహా అందరికీ సమస్యలు వివరించాను. నాపై ఎన్ని దాడులు జరిగినా ఏ ఒక్కరిపైనా కేసులు పెట్టలేదు. ఇప్పుడు నేను ఎక్కడ కనిపించినా కేసులు పెడుతున్నారు. తలవంచడం కాదు.. జనమే సర్కారు మెడలు వంచుతారు'' అని జూపల్లి వ్యాఖ్యానించారు.

మతసామరస్యం వెల్లివిరిసేలా రంజాన్ వేడుకలు

మంత్రి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్, ఏప్రిల్ 11 (మనం న్యూస్): రంజాన్ పర్వదినం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వనున్నట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఎల్బీ స్టేడియంలో కొనసాగుతున్నాయని తెలిపారు. ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై మంత్రులు కొప్పుల ఈశ్వర్, మహముద్ అలీ కలిసి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. మత సామరస్యం వెల్లివిరిసే విధంగా రంజాన్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో సెక్యులర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే అని మంత్రి తెలిపారు. గత 8 సంవత్సరాలుగా రాష్ట్రంలో పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ ఇఫ్తార్ దవాత్ ఇస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. పేద ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాక్‌లు కూడా అందిస్తున్నారని చెప్పారు. ఈ సంవత్సరం 4 లక్షల 50 వేల గిఫ్ట్ ప్యాక్‌లను లబ్ధిదారులకు అందజేసినట్లు కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందని హోం మంత్రి మహముద్ అలీ స్పష్టం చేశారు. ఈసారి కూడా ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ఇఫ్తార్ దవాత్‌కు హాజరవుతారని, అనాథ ముస్లిం పిల్లలకు సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బట్టల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ విందుకు దాదాపు 13 వేల మంది హాజరవుతారని మహముద్ అలీ తెలిపారు.ఇఫ్తార్ పార్టీకి వచ్చే వారి కోసం ప్రత్యేకంగా వీవీఐపి, వీఐపీతో పాటు ఇతర పాస్‌లు జారీ చేస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు, ఇతర ముస్లిం మత పెద్దలు ప్రధాన వేదికపై ఉంటారని మిగత వారికి వేదికకు ఇరువైపులా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇఫ్తార్ పార్టీకి సంబంధించి వచ్చిన అతిథులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

బలగం మొగిలయ్యకు తీవ్ర అస్వస్థత..

-సాయం చేయాలని భార్య వేడుకోలు

-మొగిలయ్యకు మెరుగైన వైద్యం అందిస్తాం

-మంత్రులు హరీశ్రావు, దయాకర్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 11 (మనం న్యూస్): తన గాత్రంతో కళకు ప్రాణం పోసి, బుర్రకథలతో ప్రజలను మెప్పించిన గాయకుడు మొగిలయ్య. ఇటీవల విడుదలైన 'బలగం' మూవీ క్లైమాక్స్‌లో మానవ సంబంధాల ఔనత్యాన్ని వివరిస్తూ ఆయన చేసిన గానం ప్రతీ ప్రేక్షకుడితోనూ కంటతడి పెట్టించింది. ఆ సన్నివేశమే సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలా తెలుగువారందరికీ సుపరిచితమైన గాయకుడు మొగిలయ్య గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే రెండు కిడ్నీలు సరిగా పనిచేయకపోవడంతో వారానికి మూడుసార్లు డయాలసిస్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనకు గుండె సంబంధిత సమస్య తలెత్తినట్లు వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాలంటూ సూచించారు. తన భర్తకు వైద్య సాయం అందించి, తమ కుటుంబాన్ని ఆదుకోవాలని మొగిలయ్య భార్య కొమురమ్మ ప్రభుత్వాన్ని వేడుకుంటోంది.వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పస్తం మొగిలయ్య, కొమురమ్మ దంపతులు బుర్ర కథలు చెబుతూ జీవనం సాగిస్తున్నారు. తమ పూర్వీకుల నుంచి సంప్రదాయంగా వచ్చిన కళ బుర్రకథను చెబుతూ మొగిలియ్య కుటుంబం కొన్నేళ్ల క్రితం దుగ్గొండికి వలస వచ్చింది. అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిలోనే ఉంటున్నారు. ప్రస్తుతం ఆ ఇంటిపై కప్పు కూలిపోవడంతో పరదా చాటున కాలం వెళ్లదీస్తున్నారు.

ప్రస్తుతం కుమారుడు సుదర్శన్ స్టీల్ సామాన్ల వ్యాపారం చేస్తున్నాడు. భార్యభర్తలిద్దరూ నిరక్షరాస్యులైనా సన్నివేశాన్ని బట్టి అప్పటికప్పుడుకథలు,పాటలుఅల్లి రక్తికట్టించడం వారి ప్రత్యేకత. ఈ క్రమంలో మొగిలయ్యకు 'బలగం' చిత్రంలో బుర్రకథ చెప్పే అవకాశంవచ్చింది. కొన్ని రోజుల కిందట ఈ దంపతుల బుర్రకథను విన్న బలగం సినీ దర్శకుడు వేణు క్లైమాక్స్‌లో పాటపాడేం దుకు అవకాశం కల్పించాడు. సినిమా హిట్ అవడ ంతో మొగిలయ్య దంపతులకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది.

మెరుగైన వైద్యం అందిస్తాం: మంత్రులు

బలగం సినిమాలో క్లైమాక్స్ సాంగ్ తోడుగా మాతో ఉండి అనే పాటను ఆలపించి అందరినీ ఏడిపించిన బుడగజంగాల కళాకారులు పస్తం మొగిలయ్య తీవ్ర అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. మొగిలయ్య ఆరోగ్యంపై రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావుస్పందించారు. ఆయనకు మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పారు.

ఎమ్మెల్సీ కవిత కాలుకు ఫ్రాక్చర్..

మూడు వారాల బెడ్ రెస్ట్..

హైదరాబాద్, ఏప్రిల్ 11 (మనం న్యూస్): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కాలుకు ఫ్రాక్చర్ అయింది. మూడు వారాల పాటు బెడ్ రెస్ట్ విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత ట్విట్టర్లో పోస్ట్ చేశారు. తనకు కాలు ఫ్రాక్చర్ అయిందని, మూడు వారాల పాటు బెడ్ రెస్ట్ తీసుకోవాలని వైద్యులు చెప్పారని పోస్ట్‌లో రాశారు. అయినప్పటికీ, ఏదైనా సహాయం లేదా కమ్యూనికేషన్ కోసం తన కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆమె చెప్పుకొచ్చారు. అయితే ఫ్రాక్చర్ ఎలా జరిగిందనే విషయాన్ని కవిత తన సోషల్ మీడియా ఖాతాలో వెల్లడించలేదు. ఆమె చేసిన ట్వీట్‌కు నెటిజన్లు గెట్ వెల్ వెల్ సూన్ అంటూ రిప్లై ఇస్తున్నారు. ఫ్రాక్చర్ వల్ల ఇబ్బందుల్లో ఉన్నా కానీ.. అవసరమైన వారికి అందుబాటులో ఉంటానని పెద్ద మనసు చూపిస్తున్నావు అక్కా.. నువ్వు త్వరగా కోలుకోవాలని మరో నెటిజన్ కోరాడు. ఎలా జరిగిందని కొందరు అడుగుతున్నారు. ఇటీవల ఎమ్మెల్సీ కవిత మహిళా రిజర్వేషన్ కోసం ఉద్యమిస్తున్నారు. తెలంగాణ జాగృతిని భారత జాగృతిగా మార్చి తొలి ఉద్యమం మహిళా రిజర్వేషన్ అంశాన్ని చేపట్టింది. ఇప్పటికే జంతర్ మంతర్ వద్ద నిరాహారదీక్ష నిర్వహించగా దాదాపు 18 పార్టీలు, మహిళా సంఘాలు, సంఘాలతో భారత్ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ జాగృతి ప్రచారంలో భాగంగా మిస్డ్ కాల్ కార్యక్రమాన్ని ప్రారంభించి, దేశవ్యాప్తంగా యూనివర్సిటీలు, కాలేజీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, చర్చలు నిర్వహించనున్నారు. ఈ నెలలోనే ఈ కార్యక్రమాలను నిర్వహించేందుకు కవిత ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. మహిళా బిల్లుకు మద్దతివ్వాలని దేశంలోని ప్రముఖ విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, ఆలోచనాపరులు, మేధావులకు కల్వకుంట్ల కవిత పోస్టు కార్డులు పంపిస్తామన్నారు. మహిళలకు సాధికారత కల్పిస్తాం, దేశానికి సాధికారత కల్పిస్తాం. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా ప్రచారం ప్రారంభించాలన్నారు. అయితే మూడు వారాలుగా బెడ్ రెస్ట్ అవసరం కావడంతో ఈ ఉద్యమ కార్యక్రమాలన్నీ వాయిదా పడినట్లు భావిస్తున్నారు.

వైస్ ఎంపీపీ శ్రీశైలం యాదవ్‌కు సన్మానం

తుంగతుర్తి, ఏప్రిల్11(మనం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో భారాసా ప్రభుత్వం యాదవుల సంక్షేమానికి గొర్రెల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్న తుంగతుర్తి మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్టపల్లి శ్రీశైలంయాదవ్ ఈప్రాంత యాదవుల సంక్షేమా నికి తన వంతు సహకారం చేస్తున్నాడని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో యాదవసంఘం నాయకులు సన్మానించారు. ఈకార్యక్ర మంలో ఎంపీటీసీ కేతిరెడ్డి శ్రీలతవిజయ్‌కుమార్‌రెడ్డి, మండల యాదవ సంఘం నాయకులు సుధాకర్, సతీష్, రామయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి మండలానికి 1090 గొర్రెలు యూనిట్లు మంజూరు

తుంగతుర్తి, ఏప్రిల్11(మనం న్యూస్)ః రెండో విడత గొర్రెల పంపిణి కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి మండలానికి 1090గొర్రెల పంపిణి యునిట్లును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, ఎంపీవో బీంసింగ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమ సన్నాయక సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కో యూనిట్ రైతులు రూ. 43750/- డీడీ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. సంబంధిత లబ్దిదారులు తమకు సంబంధించి కుల దృవీకరణ పత్రంతో ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు సంబంధిత శాఖ అధికారులకు అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, పశువైద్యాధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో మార్కెట్‌ను అభివృద్ధి చేస్తాం

తిరుమలగిరి, ఏప్రిల్11(మనం న్యూస్): అందరి సహకారంతో తిరుమలగిరి మార్కెట్‌యార్డ్‌ను అభివృద్ధి చేస్తామని మార్కెట్ ఛైర్మన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం మార్కెట్ యార్డులో ధాన్యంను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షాపతిగా పని చేస్తున్నారని తెలిపారు. అన్నివర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ సూపర్‌వైజర్ అల్తాఫ్, కొమ్మినేని సతీష్, కమిషన్ దారులు నర్సింహారెడ్డి, సామా ఆంజనేయులు, సుధాకర్, సుధర్శన్, నాగయ్య, సత్యనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు బాగుంటాయని నమ్మే వ్యక్తి సీఎం కేసీఆర్

పెన్‌పహాడ్, ఏప్రిల్11(మనం న్యూస్): ప్రతి ఆడబిడ్డకు అండగా సీఎం కేసీఆర్ ఉంటాడని జడ్పీఛైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యాక్రమంలో భాగంగా ఆరోగ్యం కేంద్రంను తనిఖీ చేసి ఆనంతరం ఏరాపటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆరోగ్య మహిళా కార్యాక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఆరోగ్య మహిళా కార్యక్రమంలో 50రోగల వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా బాగుంటేనే వారి కుటుంబం మొత్తం బాగుటుంద న్నారు. మహిళలకు ఎళ్లవేళల అండగా ఉంటే వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ శేశగిరిరావు, డీఏఓ వెంకట్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, ఎంపీడీవో శ్రీనివాస్, మామిడి అంజయ్య, డాక్టర్ శ్రావంతి, ఇంద్రాసేనారావు, శ్రీను, రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల ద్వారానే గురవయ్య ఆశయాలు సాదిద్దాం

పెన్‌పహాడ్, ఫిబ్రవరి11(మనం న్యూస్: మాజీ సీపీఎం ఉమ్మడి తుంగతుర్తి సూర్యాపేట డివిజన్ కార్యదర్శి దనీయాకుల గురవయ్య 24వర్ధంతి నాగులపాటి అన్నారం గ్రామంలో జరిగింది. గురవయ్య చిత్రపటానికి లక్ష్మమ్మ పూల దండతో శ్రద్ధాంజలి ఘటించింది. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1999 ఫిబ్రవరి 11న సూర్యాపేటలో కాంగ్రెస్ హంతక మూట అతి కిరాతకంగా దారి కాసి హత్య చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. గురవయ్య చిన్న తనం నుండి దొరల భూస్వామ్యులకు వ్యతిరేకంగా పోరాడి కూలీ, నాలి జనాన్ని కూడగొట్టి ఉద్యమాల నిర్మించి పేదలకు భూములు పంచినాడని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రసపంగి కృష్ణ, వెంకటేశ్వర్లు, సత్యం, వెంకన్న, ధానియాకుల శ్రీను, సైదులు, వెంకన్న, సతీష్, బిక్షం, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిడి లేకుండా నగదు బదిలీ చేయాలి

తిరుమలగిరి, ఏప్రిల్11(మనం న్యూస్): గొర్రెల పెంపకం దారులకు ప్రభుత్వం డిడిలు కట్టించుకోకుండా నగదు బదిలీ చేయాలని గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడియం లింగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో గొల్లకురుమాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల బదులు నగదు ఇవ్వాలని డీడీలు లేకుండా 18సంవత్సరాలు నిండి ప్రతి ఒక్క గొల్లకురుమకు రూ. 5లక్షలు వారి ఖాతాలో జమ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కడారి లింగయ్య, మల్లేష్, సోమయ్య, కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుబీక్షం

పెన్‌పహాడ్, ఏప్రిల్11(మనం న్యూస్): సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ 8ఏళ్ల పరిపాలనలో రాష్ట్రం సుబీక్షంగా ఉన్నందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొండేటి రజినిసుధాకర్, మామిడి అంజయ్య, దంతాల వెంకటేశ్వర్లు, సముద్రాల రాంబాబు, వెంకన్న, వీర్యానాయక్, సైదా దేవిలి, రమేష్, మురళి, హరి, శ్రీకాంత్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీకారం స్పష్టంగా కనిపిస్తోంది..

కక్ష సాధింపు కోసమే గవర్నర్‌లను వాడుకుంటున్నారు

మంత్రి కేటీఆర్ సంచలన ట్వీట్

హైదరాబాద్, ఏప్రిల్ 11 (మనం న్యూస్): గవర్నర్ల తీరుపై మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. రాజ్యాంగ పదవులు కేంద్రం చేతిలో రాజకీయ సాధనాలుగా మారాయంటూ తమిళనాడు ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని కేటీఆర్ తన ట్వీట్‌లో ప్రస్తావించారు. బీజేపీయేతర రాష్ట్రాలను చూస్తే కేంద్రం సహాయ నిరాకరణ, ప్రతీకారం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన విమర్శించారు.కాగా, తెలంగాణ ప్రభుత్వం, గవర్నర్ మధ్య విభేదాల నేపథ్యంలో చాలాకాలం నుంచి రాజ్భవన్లో పెండింగ్ పడిన బిల్లుల వ్యవహారంలో కదలిక వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్.. మూడు సాధారణ బిల్లులపై ఆమోదముద్ర వేశారు. కీలకమైన యూనివర్సిటీల నియామక బోర్డు, అటవీ వర్సిటీ ఏర్పాటుకు సంబంధించిన రెండు బిల్లులను రాష్ట్రపతికి నివేదించడం కోసం నిలిపివేశారు.మరో రెండు బిల్లులను రాష్ట్ర ప్రభుత్వ వివరణ కోసం తిప్పిపంపారు. మరింత పరిశీలన అవసరమంటూ ఇంకో రెండు బిల్లులను రాజ్భవన్లోనే అట్టిపెట్టుకున్నారు. మొత్తంగా గత ఏడాది సెప్టెంబర్ నుంచి ఇటీవలి వరకు రాష్ట్ర శాసనసభ ఆమోదించిన పది బిల్లులకు సంబంధించి.. రాజ్‌వన్ ఇచ్చిన వివరాలను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సోమవారం సుప్రీంకోర్టుకు అందజేశారు. మరోవైపు, చట్టసభల్లో ఆమోదించిన బిల్లులు, తీర్మానాలపై ఆమోదముద్ర వేసేందుకు గవర్నర్కు కాల పరిమితి నిర్ణయించాలని రాష్ట్రపతిని, కేంద్రాన్ని కోరుతూ తమిళనాడు అసెంబ్లీ సోమవారం తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. డీఎంకే ప్రభుత్వం, గవర్నర్ ఆర్ఎన్ రవి మధ్య తరచూ విభేదాలు తలెత్తుతున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.

మాడుపగిలే ఎండలు..

మరో ఐదు రోజులు సాధారణం కంటే ఎక్కువగానే..!

40 డిగ్రీలు దాటుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, ఏప్రిల్ 11 (మనం న్యూస్): తెలంగాణలో ఎండలు దంచికొడుతున్నాయి. సాధారణం కంటే ఎక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పలు జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. అత్యధికంగా నిర్మల్ జిల్లాలో దస్తూరాబాద్‌లో 42.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాగల ఐదు రోజులు రాష్ట్రంలో పొడివాతావరణం ఏర్పడుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. 12న ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం, నల్గొండ, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, నారాయణపేట, మహబూబ్‌గర్ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. 13న, 14 తేదీల్లో కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలకు, 15న కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్, ములుగు, కరీంనగర్, వరంగల్, మహాబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం, సూర్యాపేట, నల్లగొండ, నాగర్ కర్నూల్, మహాబాబ్నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ జిల్లాలకు అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. మంగళవారం పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. దన్సూరాబాద్ (నిర్మల్) 42.8, కొల్లాపూర్ (నాగర్ కర్నూల్) 42.7, కట్టంగూర్ (నల్గొండ) 42.6, ఆదిలాబాద్ అర్బన్‌లో 42.6, నేలకొండపల్లె (ఖమ్మం) 42.5, లక్కవరం రోడ్ (సూర్యాపేట) 42.4, అలంపూర్ (జోగులాంబ) 42.4, వడ్డెమాన్ (మహబూబ్ నగర్) 42.2, మల్లాపూర్ (జగిత్యాల) 42.2, తలమడుగులో 42.2 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. పెరుగుతున్న ఎండలతో జనం అల్లాడుతున్నారు. ఇండ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఉక్కపోతతో ఇబ్బందులుపడుతున్నారు. ఎండల నేపథ్యంలో ప్రజలంతా అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావొద్దని అధికారులు చెప్పారు. ఎండదెబ్బ బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మోదుగు సోమిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ

తిరుమలగిరి, ఫిబ్రవరి11(మనం న్యూస్)ః మున్సిపాలిటి కేంద్రంలోని మోదుగు సోమిరెడ్డి ఇటీవల మృతి చెందారు. శనివారం మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్ సోమిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిం కుటుంబ సభ్యులకుప్రగాఢసానుభూతి తెలి యజేశారు.ఈకార్యక్రమంలో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లింగయ్య,బర్లవెంకన్న,కొమ్మినేని ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

సామాజిక సంస్కరణలకు..

నాంది పలికి జ్యోతిరావు పూలే మహాత్ముడయ్యారు

- జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి

తిరుపతిటౌన్, ఏప్రిల్ 11, మనం న్యూస్: రెండు దాశాబ్దాల క్రితమే సామాజిక సంస్కరణలకు నాంది పలికి మహాత్మా బిరుదు పొందిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా కలెక్టర్ వారు స్థానిక బాలాజీ కాలనీ కూడలిలో గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి, కలెక్టరేట్ లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఏప్రిల్ మాసంలో ముగ్గురు గొప్ప మహానుభావుల జయంతులు జరుపుకోవడం జరుగుతున్నదని, ఈ నెల 5 న డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి జరుపుకున్నాం నేడు పూలే, 14 న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి జరుపుకోనున్నామని అన్నారు. సమస్యలను ఎదుర్కొని ప్రశ్నించి వాటిని సమాజంలో ప్రశ్నించే తత్త్వం కల్పించిన వీరి జీవితాలను మనం ఆదర్శంగా తీసుకోవాలని , నేడు మనం ఈ స్థాయిలో ఉన్నామంటే వీరి కృషే అని చెప్పవచ్చని అన్నారు. తన మిత్రుడి పెళ్ళికి వెళ్లి అనేక సమస్యలు ఎదుర్కుని కుల వివక్షతకు గురై సమ సమాజ స్థాపనకు సామాజిక

సంస్కరణలకు పూనుకున్నారని అన్నారు. సమాజంలో వేర్లూనుకున్నటువంటి బాల్య వివాహాల ద్వారా చిన్నప్పుడే బాలికలను ముసలివారికి ఇచ్చి పెండ్లి చేయడం వారు వితంతువులు కావడం జరిగేదని, కులవివక్షపై పోరాడి, బాల్య వివాహాలను అరికట్టి, తన భార్య శ్రీమతి సావిత్రి బాయి పూలే ను చదివించి, పాఠశాల నిర్మించి ఆనాడే బాలికా విద్యకు పునాదులు వేశారని అన్నారు.

వీరి జీవితాలను మనం ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్ళాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస రావు, జిల్లా వెనుకబడిన తరగతుల మరియు సాధికార అధికారి భాస్కర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు, జిల్లా రవాణా అధికారి సీతారామి రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు 196వ జయంతి

బంగారుపాళ్యం, ఏప్రిల్ 11, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు, రాయలసీమ బిసి సంక్షేమ సంఘం కో-ఆర్థినేటర్ జ్ఞాన జగదీష్ గారి ఆదేశానుసారం మంగళవారం చిత్తూరు జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బుస్సా నాగరాజగౌడ్ గారి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి196వజయంతోత్సవం చిత్తూరు పి.సి.ఆర్.సర్కిల్ వద్దగల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కి పూజలు జరిపి గజమాలతో పుష్పాలంకరణతో నివాళులు అర్పించి బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. జ్యోతిరావు పూలే ఆశయాల మేరకు బిసి వర్గాలకు అన్ని రంగాల్లో సముచితస్థానం కల్పించ వలసినదగా ప్రభుత్వం ను డిమాండ్ చేయడమైనది.ఈకార్యక్రమంలో చిత్తూరు కొంగారెడ్డిపల్లి మాజీ కౌన్సిలర్ ప్రముఖ బిసి నాయకులు జిల్లాకె.యం.కుమార్. ఎ.పి.వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మురగయ్య, చిత్తూరు టౌన్ బాంక్ చైర్మన్ రామగణేష్.జిల్లా బిసి సంక్షేమ సంఘం ప్రదాన కార్యదర్శి స్టోర్ శివ, చిత్తూరు నగర గౌడసంఘం అధ్యక్షులు వినోద్ గౌడ్ , బిసి నాయకులు గజేంద్ర దొరబాబు , గోపి సంతోష్ కుమార్ చిత్తూరు రూరల్ మండలం బిసి అధ్యక్షులు శివ య్య.బంగారు పాళ్యం మండల బిసి ప్రధాన కార్యదర్శి తాళ్ల ఆనంద కుమార్ బిసి నాయకులు బి.వేణుగోపాల్ రావు.ఆంజనేయులు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం

కుప్పం, ఏప్రిల్ 11, మనం న్యూస్: గుడిపల్లి మండలం చిన్న గొల్లపల్లి పంచాయతీలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి కృష్ణమూర్తి మాట్లాడుతూ మాట్లాడుతూగత ప్రభుత్వానికి, ప్రస్తుత జగనన్న ప్రభుత్వానికి తేడాను వివరించి ప్రస్తుతం జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న మంచి గురించి తెలియచేసి అలాగే ప్రజా మద్దత్తు పుస్తకంలోని ప్రశ్నలకు ప్రజల సమాధానాన్ని పూరించారు. నివాసుల అనుమతితో మొబైల్ డోర్ లోగో స్టిక్కర్లను అతికించారు.జనన్నన్న ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు మళ్లీ జగనన్న నుఆశీర్వదించి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్ఆర్సిపి పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని అందుకు మనమందరు కలసి కట్టుగా పనిచేయాలన్నారుఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రుక్మిణి ఆనంద్, సోషల్ మీడియాకో కన్వీనర్ సోము వినోద్, జిఎన్ఆర్ ఫోటో స్టూడియో నాగరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్ణాల సంక్షేమంలో తెలంగాణ రాష్ట్ర దేశానికే ఆదర్శం : మంత్రి

సూర్యాపేట, ఏప్రిల్11(మనం న్యూస్)ః భారత దేశానికి వెలుగు ప్రసాదించిన మహానీయుడు మహత్మా జ్యోతిబాపూలే అని రాష్ట్ర విద్యుత్శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా సూర్యాపేటలోని పూలే విగ్రహానికి మంత్రి జగదీష్‌రెడ్డి ఘనంగా నివాళులర్పి ంచారు. ఆనంతరం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ సమాజిక దర్శనికుడిగా సంఘం సంస్కర్త వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటాలు వేసి క్రాంతికారుడు పూలే అని మంత్రి జగదీష్‌రెడ్డి స్మరించుకున్నారు. 2014 ముందు పాలించిన పాలకులు పూలే ఆశయ సాదనకు వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తే జ్యోతిబాపూలే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం విన్నుత్య కార్యక్రమాలు చేపటిందని వివరించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు పాటేల్ హేమంత్‌కేశవ్, ఎస్. మోహన్‌రావు, వైస్ ఛైర్మన్ గొపగాని వెంకటనారాయణగౌడ్, డీసీఎంఎస్ ఛైర్మన్ వట్టే జానయ్యయాదవ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కార్మిక నాయకులు సత్యనారాయ పిల్లే, చల్లమల్ల నర్సింహా, శారధదేవి, చిన్నరాములు, తల్లమల్ల హస్సేన్, శ్రీరాములు, కక్కిరేరి శ్రీనివాస్, తైర్ పాష, రాజేష్, అభినయ్, జ్యోతి, రామానుంజనే యులురెడ్డి, ఆర్డీవో రాజేంద్రకుమార్, అనసూ ర్య, డాక్టర్ రాంమ్మూర్తియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

తిరుమలగిరి/తుంగతుర్తి/జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్11(మనం న్యూస్)ః సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను అందరం ముందుకు తీసుకెళ్తామని గిడ్డంగుల శాఖ మాజీ చైర్మన్ మందులు సామేలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సామాజిక తెలంగాణ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కొత్తగుట్ట మల్ల య్య, కడియం లింగయ్య, యాదగిరి, సోమ య్య, తిరుపతి, లక్ష్మయ్య, శ్రీను, మల్లేష్, యాద గిరి తదితరులు పాల్గొన్నారు. తుంగతుర్తిలో... బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి జ్యోతి బాపూలే 197 జయంతి వేడుకలను ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కుల వ్యవస్త నిర్మూలనతో పాటు మహిళ అబివృద్ధికి కృషి చేశారని తెలిపారు.

ఈకార్యక్రమంలో ఎంపీడీవో బీంసింగ్, దశరధ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జాజిరెడ్డిగూడెంలో... మహత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్‌లు మాట్లాడుతూ జ్యోతిబా పూలే ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఉమేష్, వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాణిశ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో చిత్తూరు జిల్లా తాజా మాజీ కలెక్టర్ హరి నారాయణ

కాణిపాకం, ఏప్రిల్ 11, మనం న్యూస్: శ్రీ స్వామివారి దర్శించుకున్న చిత్తూరు జిల్లా తాజా మాజీ కలెక్టర్ హరి నారాయణ గారు, ఐ.ఏ.ఎస్ స్వామివారిని దర్శించుకున్నారు వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి ప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు ఉన్నారు.

సర్వరోగ నివారిణి ఆయుర్వేదం

- ఆయుర్వేద వైద్య సేవలు పొందండి

- డాక్టర్ తాడిపత్రి నాగజ్యోతి

కురబలకోట, ఏప్రిల్ 11 మనం న్యూస్: కురబలకోట మండలం అంగళ్లు లోని ఇందిరాపురంలో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్య సేవలు పొందాలని వైద్యాధికారి తాడిపత్రి నాగజ్యోతి కోరారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఆయుర్వేదం సర్వరోగనివారిణి అన్నారు. మొండి రోగాలు సైతం బాగవుతాయన్నారు. బీపీ, షుగర్, మోకాళ్ల నొప్పులు, గ్యాస్ట్రిక్, రక్తహీనత, స్త్రీ వ్యాధులు, మొలలు. వ్యాధినిరోధక శక్తికి, మలబద్ధకం తదితర వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ వైద్యశాల పని చేస్తుందన్నారు. కోరిన చోట వైద్య శిబిరాలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆసుపత్రి సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాల్సిందిగా కోరారు.

నాడు-నేడు రెండవ దశ పనులను వేగవంతం చేయండి

- ఎంఇఓ బాబ్జి

పాకాల, ఏప్రిల్ 11, మనం న్యూస్: మన బడి నాడు నేడు రెండవ దశ పనులను వేగవంతం చేయాలని పాకాల మండలం విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. నాడు నేడు పనులు కోసం నిధులు మంజూరు కావ డం జరిగిందని ,పనులకు సంబంధించిన బిల్లులు అప్లోడ్ చేసి పనులు కంప్లీట్ చేయాలని అన్నారు.నూతన మరుగుదొడ్లు మొదట పూర్తి చేయాలని అన్నారు.తర్వాత త్రాగునీటి సౌకర్యం కోసం సంప్,ట్యాంక్ ,మరమ్మతులు ,విద్యుత్ సౌకర్యం పనులు వరుసగా చేయాలని అన్నారు.వచ్చిన నిధులను ఎంత త్వరగా ఖర్చు చేసినట్లయితే తర్వాత నిధులు అంత తొందరగా వస్తుందని అన్నారు.అదే విధంగా నాడు నేడు ఫోటోలను కూడా అప్లోడ్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుమార్ రెడ్డి,రాజ కుమారి,ఉపాధ్యాయులు, సి.ఆర్.పి.లు శ్రీనివాసులు ,ప్రకాష్ రెడ్డి, ముని కృష్ణ,జ్యోతి, శివ కుమారి పాల్గొన్నారు

ఫాస్టెస్ట్ ఫిఫ్టీతో పాటు పూరన్ ఖాతాలో మరో రికార్డు

బెంగళూరు: బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీతో నిన్న (ఏప్రిల్ 10) జరిగిన హైఓల్టేజీ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తాజా సంచలనం నికోలస్ పూరన్ ఐపీఎల్ సెకెండ్ ఫాస్టెస్ట్ ఫిఫ్టి (15 బంతుల్లో) సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో మొత్తం 19 బంతులు ఎదుర్కొన్న పూరన్.. 4 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 62 పరుగులు బాదాడు. ఈ క్రమంలో అతను ఐపీఎల్‌లో జాయింట్ సెకెండ్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ (సునీల్ నరైన్, యూసఫ్ పఠాన్‌తో కలిసి)తో పాటు మరో మైలురాయిని అధిగమించాడు. ఈ మ్యాచ్‌తో కలిపి మొత్తం 51 మ్యాచ్‌లు ఆడిన పూరన్.. 157. 87 స్ట్రయిక్ రేట్‌తో 1000 పరుగుల మార్కును దాటాడు (1053).ఇదిలా ఉంటే, నరాలు తెగే ఉత్కంఠ నడుమ ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ వికెట్ తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ సాధించిన విషయం తెలిసిందే. అత్యంత నాటకీయ పరిణామాల మధ్య సాగిన ఈ మ్యాచ్‌లో లక్నో చివరి బంతికి గెలుపొందింది.తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. విరాట్ కోహ్లి (44 బంతుల్లో 61; 4 ఫోర్లు, 4 సిక్సర్లు), డుప్లెసిస్ (46 బంతుల్లో 79 నాటౌట్; 5 ఫోర్లు, 5 సిక్సర్లు), మ్యాక్స్‌వెల్ (29 బంతుల్లో 59; 3 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసం సృష్టించడంతో నిర్ణీత ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 212 పరుగుల భారీ స్కోర్ చేయగా.. ఛేదనలో తొలుత స్టోయినిస్ (30 బంతుల్లో 65; 6 ఫోర్లు, 5 సిక్సర్లు), ఆతర్వాత పూరన్ (18 బంతుల్లో 62; 4 ఫోర్లు, 7 సిక్సర్లు) విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో చెలరేగడంతో లక్నో విజయం సాధించింది. లక్నో గెలుపు పరుగు బై రూపంలో రావడం విశేషం.

కోహ్లి హాఫ్ సెంచరీ కోసమే నెమ్మదిగా ఆడాడు..

కివీస్ మాజీ సంచలన కామెంట్స్

బెంగళూరు: నరాలు తెగే ఉత్కంఠ నడుమ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో నిన్న (ఏప్రిల్ 11) జరిగిన హైఓల్టేజీ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ వికెట్ తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ సాధించిన విషయం తెలిసిందే. అత్యంత నాటకీయ పరిణామాల మధ్య సాగిన ఈ మ్యాచ్‌లో లక్నో చివరి బంతికి గెలుపొందింది.తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. విరాట్ కోహ్లి (44 బంతుల్లో 61; 4 ఫోర్లు, 4 సిక్సర్లు), డుప్లెసిస్ (46 బంతుల్లో 79 నాటౌట్; 5 ఫోర్లు, 5 సిక్సర్లు), మ్యాక్స్‌వెల్ (29 బంతుల్లో 59; 3 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసం సృష్టించడంతో నిర్ణీత ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 212 పరుగుల భారీ స్కోర్ చేయగా.. ఛేదనలో తొలుత స్టోయినిస్ (30 బంతుల్లో 65; 6 ఫోర్లు, 5 సిక్సర్లు), ఆతర్వాత పూరన్ (18 బంతుల్లో 62; 4 ఫోర్లు, 7 సిక్సర్లు) విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో చెలరేగడంతో లక్నో విజయం సాధించింది. లక్నో గెలుపు పరుగు బై రూపంలో రావడం విశేషం.కాగా, ఈ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో మెరిసిన ఆర్సీబీ స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లిపై న్యూజిలాండ్ మాజీ క్రికెటర్, ప్రముఖ వ్యాఖ్యాత సైమన్ డౌల్ సంచలన వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కోహ్లి హాఫ్ సెంచరీ సాధించిన వెంటనే కామెంటేటర్ సైమన్ డూల్ మాట్లాడుతూ.. కోహ్లి వ్యక్తిగత రికార్డు కోసమే నెమ్మదిగా ఆడాడు అన్న అర్థం వచ్చేలా వివాదాస్పద కామెంట్స్ చేశాడు.25 బంతుల్లో 42 పరుగులు చేసిన కోహ్లి, మరో 8 పరుగులు చేసేందుకు 10 బంతులు తీసుకున్నాడు.. బుల్లెట్ ట్రైన్లా స్టార్ట్ చేసి, నత్తలా ఫిఫ్టి పూర్తి చేశాడని డౌల్ వ్యాఖ్యానించాడు. డౌల్ చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట రచ్చరచ్చ చేస్తున్నాయి. కోహ్లి వ్యతిరేక కామెంట్లు చేసినందుకు గాను అతని అభిమానులు డ్రౌ దుమ్మెత్తిపోస్తున్నారు. కనీస క్రికెట్ పరిజ్ఞానం లేని వారిని కామెంట్రీ బాక్స్లో కూర్చోబెడితే ఇలాగే ఉంటుందంటూ డౌల్ దుమ్మదులుపుతున్నారు.కోహ్లి చేసిన మొదటి 42 పరుగులు పవర్ ప్లేలో చేసినవని, ఆతర్వాత కూడా అలాగే ఆడాలంటే ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నిస్తున్నారు. కోహ్లి వ్యతిరేక వర్గం మాత్రం డౌల్ స్టేట్మెంట్ను సమర్థిస్తూ, అతనికి అనుకూల కామెంట్లు చేస్తున్నారు. ఇప్పుడు కాదు కెరీర్ ఆరంభం నుంచి కోహ్లి ఇంతే, కేవలం వ్యక్తిగత రికార్డుల కోసమే ఆడతాడంటూ కోహ్లిపై అక్కసును వెళ్లగక్కుతున్నారు. మొత్తానికి డౌల్ చేసిన వ్యాఖ్యలు సోషల్మీడియాలో కోహ్లి అనుకూల, వ్యతిరేక వర్గాల మధ్య అగ్గి రాజేశాయి.

ష్..! అంటూ గంభీర్.. హెల్మెట్ విసిరికొట్టిన ఆవేశ్..!

ఆర్సీబీ, లక్నో మ్యాచ్‌లో ఆసక్తికర సన్నివేశాలు

చివరి వరకూ దోబూచులాడిన విజయం

బెంగళూరు: గుజరాత్‌పై కోల్‌కతా థ్రిల్లింగ్ విక్టరీని మరవకముందే.. అదేస్థాయి ఉత్కంఠను మరో మ్యాచ్ ఐపీఎల్ అభిమానులకు అందించింది. అదే బెంగళూరు, లక్నో మధ్య సోమవారం జరిగిన మ్యాచ్. అందరినీ మునివేళ్లపై నిలబెట్టిన ఈ మ్యాచ్‌లో చివరి బంతికి గెలుపు లక్నోను వరించింది. విజయం ఇరువైపులా దోబూచులాడిన ఈ మ్యాచ్‌లో పలు ఆసక్తికర ఘటనలు చోటుచేసుకున్నాయి.

ఆర్సీబీ అభిమానుల ఆగ్రహం..

సొంత మైదానంలో మ్యాచ్ జరుగుతుండటంతో బెంగళూరుకు అభిమానుల నుంచి భారీ మద్దతు లభించింది. అయితే.. చివరి బంతికి విజయం లక్నో వైపు మళ్లడంతో వారి ముఖాల్లో చిరునవ్వు మాయమైంది. మ్యాచ్ ముగిసిన అనంతరం ఆర్సీబీ ఆటగాళ్లతో లక్నో మెంటార్/కోచ్ గౌతమ్ గంభీర్ కరచాలనం చేశాడు. అదే సమయంలో స్టేడియంలోని అభిమానుల వైపు చూస్తూ.. నిశ్శబ్దంగా ఉండండంటూ సంజ్ఞ చేశాడు. దీంతో అతడి ప్రవర్తనపై సోషల్మీడియాలో ఆర్సీబీ అభిమానులు మండిపడుతున్నారు.

హెల్మెట్ విసిరిన ఆవేశ్..

ఇక ఈ మ్యాచ్‌లో చివరి బంతికి పరుగు పూర్తి చేసి.. జట్టుకు విజయాన్నందించిన ఆనందంలో బ్యాటర్ ఆవేశ్ ఖాన్ తన హెల్మెట్‌ను తీసి నేలకేసి కొట్టాడు. అయితే.. ఈ ప్రవర్తనకుగానూ మ్యాచ్ రిఫరీ అతడిని మందలించాడు.

డుప్లెసిస్‌కు జరిమానా..

ఈ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా.. బెంగళూరు కెప్టెన్ డుప్లెసిస్‌కు పెనాల్టీ విధించారు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. అతడికి రూ.12 లక్షల జరిమానా పడింది. ఇక ఈ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్ పూరన్ 19 బంతుల్లోనే నాలుగు ఫోర్లు, ఏడు సిక్సులతో 62 పరుగులతో వీరవిహారం చేసి జట్టుకు అద్భుత విజయాన్నందించాడు.

వరల్డ్ కప్ ఏర్పాట్లు షురూ..

రూ.502 కోట్లతో ఐదు ప్రధాన స్టేడియాలకు కొత్త కళ

హైదరాబాద్ స్టేడియానికి రూ. 117 కోట్లు

హైదరాబాద్: ఐపీఎల్ మ్యాచ్‌లను ఎంజాయ్ చేస్తున్న క్రికెట్ ఫ్యాన్స్ వన్డే వరల్డ్ కప్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ మెగా సమరానికి మరో ఆరు నెలల సమయం మాత్రమే ఉంది. ఈ టోర్నమెంట్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. దాంతో, ఐదు ప్రధాన స్టేడియాలకు మరమ్మతులు చేసి, వాటికి కొత్త కళ తెచ్చేందుకు బీసీసీఐ ఏర్పాట్లు మొదలుపెట్టింది. అందుకోసం భారీ మొత్తంలో రూ. 502.92 కోట్లు ఖర్చు చేయనుంది. ఇంతకు ఆ ఐదు స్టేడియాలు ఏవంటే..? ఢిల్లీ స్టేడియం, వాంఖడే(ముంబై), మొహాలీ (పంజాబ్), రాజీవ్ గాంధీ(హైదరాబాద్), ఈడెన్స్ గార్డెన్స్(కోల్‌కతా). ఈడెన్స్ గార్డెన్ మైదానాన్ని రూ. 117.17 కోట్లతో రిపేర్ చేయనున్నారు. ఢిల్లీ స్టేడియం మరమ్మతుల కోసం రూ. 100 కోట్లు, హైదరాబాద్ ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియాన్ని ముస్తాబు చేయ డం కోసం రూ.117.7 కోట్లు ఖర్చు పెట్టనున్నారు. పంజాబ్‌లోని మొహాలీ స్టేడియం మరమ్మతు కోసం రూ.79.46 కోట్లు, ముంబైలోని వాంఖడే మైదానాన్ని సుందరీకరించేందుకు రూ.78.82 కోట్లు కేటాయి ంచారు.

షార్ట్ లిస్ట్‌లో 20 మంది

ఈ ఏడాది అక్టోబర్ – నవంబర్ మధ్యలో వన్డే వరల్డ్ కప్ జరగనుంది. ఈ మెగా టోర్నీకి ఇప్పటికే టీమిండియా, ఆస్ట్రేలియాతో సహా తొమ్మిది జట్టు క్వాలిఫై అయ్యాయి. 2011లో స్వదేశంలో విశ్వ విజేతగా నిలిచిన భారత్ ఈసారి కప్పు కొట్టాలనే పట్టుదలతో ఉంది. వరల్డ్ కప్ సన్నద్ధత కోసం బీసీసీఐ 20 మంది ఆటగాళ్లను షార్ట్ లిస్ట్ చేసిన విషయం తెలిసిందే. టాప్ ప్లేయర్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్ సూపర్ ఫామ్‌లో ఉండడం టీమిండియాకు కలిసిరానుంది. ఆల్రౌండర్లు రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్ ఆసీస్ సిరీస్‌లో ఇరగదీశారు. షమీ, సిరాజ్, ఉమ్రాన్ మాలిక్, కుల్దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్ రూపంలో అద్భుతమైన బౌలర్లు ఉన్నారు. సొంతగడ్డపై రోహిత్ సేన ట్రోఫీ నెగ్గుతుందా? మూడోసారి వరల్డ్ కప్ చాంపియన్‌గా నిలుస్తుందా? అనేది మరికొన్ని రోజుల్లో తెలియనుంది.

చెన్నై సూపర్ కింగ్స్‌ను నిషేధించాలి..

తమిళనాడు అసెంబ్లీలో డిమాండ్..

తమిళనాడులో భాషాభిమానం, ప్రాంతీయాభిమానం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తమ భాషకు ఎలాంటి అగౌరవం వాటిల్లినా అక్కడి ప్రజలు, ప్రభుత్వాలు భగ్గుమంటాయి. ముఖ్యంగా హిందీ మాట్లాడితే ఏదో పాపం చేసినట్లు చూస్తుంటారు కొందరు. ఇక జల్లికట్లు, తమిళ సాంప్రదాయాలకు సరైన ప్రాధాన్యత ఇవ్వకున్నా ఊరుకోరు. ఇంతటి అభిమానం ఉన్న తమిళనాడులో మరో వివాదం రాజుకుంటోంది. ఐపీఎల్‌లో చాలా మంది ఫెవరెట్ టీం అయిన చెన్నై సూపర్ కింగ్స్‌ను బ్యాన్ చేయాలని అక్కడి ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. అయితే అందుకు కారణం సీఎస్కే జట్టులో ఒక్కరు కూడా తమిళనాడుకు చెందిన ఆటగాడు లేకపోవడమే. ప్రస్తుతం ఈ అంశం తమిళనాడు అసెంబ్లీని కుదిపేస్తోంది.పాతాళి మక్కల్ కట్చి(పీఎంకే) పార్టీ శాసనసభ్యుడు, ధర్మపురి ఎమ్మెల్యే వెంకటేశ్వరన్ మాట్లా డుతూ.. సీఎస్కే జట్టును నిషేధించాలని డిమాండ్ చేశారు. తమిళనాడుకు చెందిన ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, తమిళనాడులో అత్యుత్తమ ఆటగాళ్లు ఉన్నప్పటికీ ఆడనివ్వడం లేదన్నారు. తమిళనాడుకు చెందిన ఆటగాళ్లను పక్కనబెట్టి కేవలం తమ స్వలాభం కోసం తమిళనాడు జట్టుగా ప్రచారం చేసుకుంటూ తమిళుల నుంచి ఎక్కువ లాభం పొందుతోంది. అందుకే చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై నిషేధం విధించాలని పాతాళి మక్కల్ కట్చి తరపున శాసనసభలో వినతి పత్రం అందించారు. అయితే ప్రభుత్వం నుంచి దీనిపై ఎలాంటి స్పందన రాలేదు.ప్రస్తుతం 16వ విడత ఐపీఎల్ మ్యాచులు జరుగుతున్నాయి. మహేంద్ర సింగ్ ధోని సారథ్యంలోని సీఎస్కే జట్టు టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు మూడేళ్ల తరువాత చెన్నైలో మ్యాచులు ఆడుతుండటంతో భారీగా ఫ్యాన్స్ హజరవుతున్నారు. ఈ సారి కప్ కొట్టాలని సీఎస్కే ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

ఎటు చూసినా దుఃఖమే..

మ్యాచ్ ఓడిపోతే ఇంతలా ఏడుస్తారా!

బెంగళూరు: ఐపీఎల్ 16వ సీజన్లో సోమవారం మరో ఉత్కంఠ భరితమైన మ్యాచ్ జరిగింది. లక్నో సూపర్ జెయింట్స్, ఆర్సీబీ మ్యాచ్ చూస్తున్నఅభిమానులను మునివేళ్లపై నిలబెట్టింది. ముఖ్యంగా ఆఖరి ఓవర్లో జరిగిన హైడ్రామా బహుశా ఇంతకముందు ఐపీఎల్ చరిత్రలో చూసింది లేదనుకుంటా. విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో నికోలస్ పూరన్, మార్కస్ స్టోయినిస్‌లు మ్యాచ్‌ను దాదాపు వన్‌సైడ్ చేశారు. వీరికి ఆయుష్ బదోని కూడా తోడయ్యాడు.అయితే స్వల్ప వ్యవధిలో ఈ ఇద్దరు ఔట్ కావడంతో మ్యాచ్ మళ్లీ ఆర్సీబీ వైపు మొగ్గినట్లుగా అనిపించింది. ఇక ఆఖరి ఓవర్లో లక్నోకు ఐదు పరుగులే కావాల్సినప్పటికి హర్షల పటేల్ చక్కగా బౌలింగ్ చేశాడు. రెండు వికెట్లు కూడా తీశాడు. అయితే బిష్ణోయ్‌ను మన్కడింగ్ చేసే క్రమంలో చేసిన పొరపాటు.. దానికి తోడు కీపర్ కార్తిక్ తడబాటుతో ఆర్సీబీ మ్యాచ్‌ను లక్నోకు కోల్పోవాల్సి వచ్చింది.ఈ సీజన్‌లో ఆర్సీబీకి ఇది రెండో ఓటమి. మామూలుగానే ఆర్సీబీ ఫ్యాన్ ఫాలోయింగ్ విపరీతంగా ఉంటుంది. పైగా సొంత స్టేడియంలో మ్యాచ్ జరుగుతుందంటే ఆర్సీబీ మరింత బలంగా కనిపిస్తుంది. అయితే మ్యాచ్ తమ చేతులోకి వచ్చేసిందని సంబరపడేలోపు లక్నో మ్యాచ్‌ను లాగేసుకోవడంతో ఆర్సీబీ అభిమానులు తట్టుకోలేకపో యారు. అందుకే ఆఖరి బంతికి ఆవేశ్ ఖాన్ సింగిల్ తీసి లక్నోను గెలిపించగానే స్టేడియం ఒక్క నిమిషం పాటు సైలెంట్ అయిపోయింది. ఎవరి మొహాల్లో తొంగి చూసినా దుఃఖమే కనిపిస్తోంది.ఈ క్రమంలో ఆర్సీబీకి డైహార్డ్ అభిమాని అయిన ఒక యువతి కంటతడి పెట్టడం అందరిని బాధించింది. ఆర్సీబీ ఓడింది ఫైనల్ మ్యాచ్ కానప్పటికి.. అరె గెలిచే మ్యాచ్ ఓడామే అన్న బాధ ఆ యువతిలో కనిపించింది. అందుకే ఎంత ఓదారుస్తున్న యువతి ఏడ్వడం ఆపలేదు. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇది చూసిన క్రికెట్ ఫ్యాన్స్ ''యువతిని చూస్తే జాలేస్తోంది.. లీగ్ మ్యాచ్ ఓడితే ఇంతలా ఏడుస్తారా''.. ''ఒకవేళ ఆర్సీబీకి ఫైనల్ మ్యాచ్లో ఇలా జరిగి ఉంటే ఆమె పరిస్థితి ఎలా ఉండేదో'' అంటూ కామెంట్ చేశారు.

క్లైమాక్స్‌లో ఎమోషన్‌కి కనెక్ట్ అయి చప్పట్లు కొట్టేశా: అల్లు అరవింద్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఈ నెల 15న విడుదల చేస్తున్న సినిమా 'విడుదల -1'. ఇప్పటికే తమిళనాట విడుదలై విజయం సాధించిన ఈ సినిమాను సూరి, భవాని శ్రీ జంటగా వెట్రిమారన్ తెరకెక్కించారు. విజయ్ సేతుపతి ఇందులో ఓ కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా తెలుగులో విడుదల కాబోతున్న నేపథ్యంలో మంగళవారం మీడియాతో చిత్ర బృందం సమావేశమైంది. ఈ కార్యక్రమంలో అల్లు అరవింద్, నిర్మాత ఎల్రెడ్ కుమార్, దర్శకుడు వెట్రిమారన్, హీరో సూరి, భవాని శ్రీ పాల్గొన్నారు. నిర్మాత ఎల్రెడ్ కుమార్ మాట్లాడుతూ, ఈ సినిమా కంప్లీట్‌గా కాన్సెప్ట్ మీద డిపెండ్ అయి ఉంటుంది. తమిళ్ లో అల్లు అరవింద్ గారు చూసి అప్రిషియేట్ చేశారు. ఆయనే ఈ సినిమాని తెలుగు ప్రేక్షకులకు అందించడానికి ముందుకొచ్చినందుకు ధన్యవాదాలు. ఇంత అద్భుతమైన సినిమాని వెట్రిమారన్ నాకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు. కుమరేశన్ పాత్ర కోసం సూరి ఈ సినిమాలో చాలా బాగా కష్టపడ్డాడు. అది మీకు సినిమా చూస్తే అర్థమవుతుంది. పాప క్యారెక్టర్ లో భవాని అద్భుతంగా ఒదిగిపోయింది అని అన్నారు. భవాని శ్రీ మాట్లాడుతూ, 'విడుదల' పార్ట్ 1 తెలుగులో రిలీజ్ అవుతున్నందుకు చాలా హ్యాపీగా ఉంది. వెట్రిమారన్ గారు ఈ సినిమాలో మంచి క్యారెక్టర్ ను క్రియేట్ చేశారు. సూరి, విజయసేతుపతి లాంటి వారితో వర్క్ చేయటం మంచి అనుభవం. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు మంచి సినిమాలు ఆదరిస్తారు. ఈ సినిమాని తెలుగులో కూడా థియేటర్ లో ఎక్స్ పీరియన్స్ చేయాలని కోరుకుంటున్నాను అని ఆశాభావం వ్యక్తం చేసింది. హీరో సూరి మాట్లాడుతూ, ఈ సినిమాను తెలుగులో అందిస్తున్నందుకు అల్లు అరవింద్ గారికి థాంక్యూ. చెన్నయ్ సూరి, కుమరేశన్ హైదరాబాద్ వరకు వచ్చేశాడు. నాకు ఈ సినిమాలో ఇంత మంచి క్యారెక్టర్ ఇచ్చిన వెట్రిమారన్ సర్ కి, ఎల్రెడ్ కుమార్ సర్ కి థాంక్యూ అని అన్నారు. దర్శకుడు వెట్రిమారన్ మాట్లాడుతూ, నేను తీసే సినిమాలు ఎప్పుడు రూటెడ్ గానే ఉంటాయి. ఈ సినిమా తెలుగులో రిలీజ్ అవుతుంది అనుకోలేదు. ఈ సినిమాను తెలుగులో అల్లు అరవింద్ గారు రిలీజ్ చేయడానికి ఒప్పుకున్నందుకు థాంక్యూ. ఆయన ఈ సినిమాను థియేటర్లోనే చూస్తాను అని చెప్పి థియేటర్లో చూసి, రాత్రి రెండు గంటలకి ఫోన్ మాట్లాడి పొద్దున్నే నన్ను కలిశారు అరవింద్ గారు. ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేయడానికి ఒప్పుకున్నారు. ఈ సినిమాను నాలుగు కోట్ల బడ్జెట్ తో 30 నుంచి 35 రోజుల్లో ఒక చిన్న సినిమాగా ఫినిష్ చేద్దాం అనుకున్నాం. కానీ ఈ సినిమా మూడు రెట్లు ఎక్కువ ఖర్చుతో వంద రోజులు పైగా షూటింగ్ జరుపుకుంది. నిర్మాత ఎల్రెడ్ కుమార్ ఎక్కడ కాంప్రమైజ్ కాలేదు. ఇలాంటి ప్రొడ్యూసర్స్ ఖచ్చితంగా అవసరం. ఇళయరాజా గారు మంచి ట్యూన్స్ అందించారు. ఈ సినిమాను మీరు ఆదరిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. నిర్మాత అల్లు అరవింద్ గారు మాట్లాడుతూ, ఇవాళ లోకల్ ఈజ్ గ్లోబల్ అయిపోయింది. ఈ సినిమా చూసిన తర్వాత క్లైమాక్స్ లో ఎమోషన్ కి కనెక్ట్ అయి లేచి చప్పట్లు కొట్టేశాను. వెట్రిమారన్ అంటే చాలా రోజులు నుంచి నాకు ఇష్టం. ఆయన సినిమాలు అన్ని చూస్తాను. ఆయనే సినిమాలే కాకుండా ఆయన ఇన్పాల్ అయ్యే సినిమాలు కూడా చూస్తాను. ఈ 'విడుదల' సినిమాను రెండు పార్టులుగా చేశారు. విజయ్ సేతుపతికి మొదటి భాగం స్క్రీన్ స్పేస్ తక్కువ. పార్ట్ 2లో ఆయన పూర్తిగా ఉంటారు. ఇది చాలా గొప్ప సినిమా. ఇటువంటి సినిమాను మీడియానే ప్రజల వద్దకు తీసుకెళ్లాలి అని విజ్ఞప్తి చేశారు.

మనం సినిమా

ధోనీ మూవీ ఫస్ట్ లుక్ వచ్చేసింది!

లెజెండరీ ఇండియన్ క్రికెటర్ ఎం.ఎస్. ధోని, సాక్షి ధోని నిర్మాణ సంస్థ ధోని ఎంటర్టైన్మెంట్ తొలి ప్రాజెక్ట్ 'ఎల్జీఎం' ప్రారం భమైనప్పటి నుంచి సినీ అభిమానులను ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. రమేష్ తమిళ్ మణి దర్శకత్వం వహిస్తున్న 'ఎల్జీఎం' ఫస్ట్‌లుక్‌ని ధోనీ తన అఫీషియల్ ఫేస్‌బుక్ పేజీలో విడుదల చేశారు. ఇది ఈ ప్రాజెక్టుపై ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. దీనిపై చిత్ర నిర్మాత వికాస్ హసిజా హర్షం వ్యక్తం చేస్తూ, 'ఎల్జిఎం' చిత్రం అద్భుతంగా రూపొందుతోంది. షూటింగ్ చివరి షెడ్యూల్లో ఉన్నాం. త్వరలో పోస్ట్-ప్రొడక్షన్కి వెళ్తాం. ఇది గ్రేట్ జర్నీ అని తెలిపారు.క్రియేటివ్ ప్రొడ్యూసర్ ప్రియాంషు చోప్రా మాట్లాడుతూ సినిమాలో చాలా సర్ ప్రైజింగ్ ఎలిమెంట్స్ వుంటాయి. మొత్తం నటీనటులు, సిబ్బంది చాలా ప్రతిభావంతులు. చాలా ఫ్రెష్ కాన్సెప్ట్ తో సినిమా రాబోతుంది అన్నారు. 'ఎల్జీఎం' ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. ఇందులో హరీష్ కళ్యాణ్, నదియా, ఇవానా టైటిల్ రోల్స్ పోషిస్తుండగా యోగి బాబు, మిర్చి విజయ్ మరికొంత మంది ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపిస్తారు. ఈ చిత్రానికి దర్శకుడు రమేష్ తమిళ్ మణి సంగీతం కూడా అందిస్తున్నారు.

30వ తేదీ లోపు చంపేస్తామంటూ.. సల్మాన్‌కు మరోసారి బెదిరింపులు..

బాలీవుడ్ అగ్ర హీరో సల్మాన్ ఖాన్‌కు మరోసారి బెదిరింపులు వచ్చాయి. సోమవారం రాత్రి ఓ వ్యక్తి ఏకంగా ముంబయి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సల్మాన్‌ను చంపేస్తామని బెదిరించాడు. నిన్న రాత్రి 9 గంటలకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి సల్మాన్‌ను 30వ తేదీలోపు చంపేస్తామని బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్ ఎక్కడ నుంచి వచ్చింది..? ఎవరు చేశారు? అనే విషయాలపై ఆరా తీశారు. రాకీ భాయ్ పేరుతో దుండగుడు ఫోన్ చేసినట్లు పోలీసులు చెప్పారు. సల్మాన్‌కు ఇలా బెదిరింపులు రావడం ఇది తొలిసారేమీ కాదు. మార్చి 18వ తేదీ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ఈ-మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయని.. సల్మాన్ టీమ్ తెలిపింది. ఈ విషయంపై ముంబయిలోని బాంద్రా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కూడా ఆయన టీమ్ వెల్లడించింది. ఈ బెదిరింపుల నేపథ్యంలో ముంబయి పోలీసులు సల్మాన్ భద్రతపై మరింత దృష్టి పెట్టారు. సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం సల్మాన్ 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్'లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

వందేళ్ల ప్రత్యేక వ్యక్తిని పరిచయం చేసిన దర్శకుడు మారుతి

సినీ ప్రముఖులు పంచుకునే విశేషాలంటే అందరికీ ఆసక్తి ఉంటుంది. ఒక్కోసారి వాళ్లకు కూడా ఆశ్చర్యమేసిన విషయాలు నెటిజన్లతో పంచుకుంటే.. అవి వైరలవుతాయి. తాజాగా దర్శకుడు మారుతి పెట్టిన అలాంటి ఒక పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉండే మారుతి వందేళ్ల వ్యక్తిని పరిచయం చేశారు. వాళ్ల సొంత ఊరులోని బార్బర్ ఫొటోలు షేర్ చేసి.. ఆయన గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ప్రస్తుతం ఆ ఫొటోలు వైరలవుతున్నాయి.''ఈ ఫొటోల్లోని వ్యక్తి పేరు సీతారామ రావు. మా సొంత ఊరు మచిలీపట్నంలో పనిచేసే బార్బర్. ఆయన వయసు వందేళ్లు. ఇంకా చురుకుగా రోజూ తన షాపునకు వచ్చి ఎంతోమందికి హెయిర్ కట్ చేస్తుంటారు. ఆయనకు తన వృత్తి అంటే చాలా గౌరవం. మాఇంట్లో మా తాతయ్యకు, మా నాన్నకు ఇప్పుడు నాకు ఇలా మూడు తరాల వారికి ఆయనే హెయిర్ కట్ చేస్తున్నారు. ఇలాంటి వారు ఎంతోమందికి స్ఫూర్తి. మీరు ఆరోగ్యంగా ఉండాలి సీతారామ రావు గారు'' అంటూ ఆయనతో దిగిన ఫొటోలను పంచుకున్నారు. ఈ పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. 'గ్రేట్ పర్సన్' అని కామెంట్లు పెడుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం మారుతియంగ్ రెబల్ స్టార్ ప్రభాస్తో ఓ సినిమా తీస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించి వరుసగా అప్డేట్లు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా వీరిద్దరూ కలిసి సెట్‌లో ఉన్న ఫొటో ఒకటి నెట్టింట సందడి చేసిన విషయం తెలిసిందే.

ఎన్టీఆర్- అల్లు అర్జున్ మల్టీస్టారర్..?

ఇప్పటివరకు పరాజయం ఎరుగని దర్శకుల్లో కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ వెట్రిమారన్ ఒకరు. ఆయన కథలో ఒక నిజం ఉంటుంది. ఆయన తెరకెక్కించే చిత్రాల్లో ఒక నిజాయితీ, హీరో పాత్రల్లో ఒక రియాలిటీ ఉంటుంది. ఆయన ఇప్పటివరకు చేసిన అన్ని సినిమాలు బ్లాక్ బస్టర్స్ అందుకున్నాయి. ఇక ఈ మధ్య వెట్రిమారన్ దర్శకత్వం వహించిన విడుతలై సినిమా కూడా బ్లాక్ బస్టర్ అందుకుంది. కాగా, ఈ సినిమాను తెలుగులో గీతా ఆర్ట్స్ బ్యానర్ పై అల్లు అరవింద్ రిలీజ్ చేస్తున్న విషయం తెల్సిందే. ఏప్రిల్ 15 న విడుదల పార్ట్ 1 పేరుతో తెలుగులో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే తెలుగులో ప్రమోషన్స్